RNI: TGTEL/25/A0237
MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237
MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
విలేకరులు కావలెను
తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.
Cell: 9948686969 ,96763 33440


తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 36 పేజీలు: 04సోమవారం 21 జులై 2025

# బోనమెత్తిన భాగ్యనగరం



మన సాక్షి గొంతుక డెస్క్ నగరంలో బోనాలు నేటితో ముగియనున్నాయి. ఆషాడ మాసం తొలి గురువారం గోల్కొండ కోటలోని జగదాంబిక ఎల్లమ్మకు తొలి బోనం సమర్పించడంతో మొదలైన బోనాల ఉత్సవాలు ఈ రోజు పాత బస్తీలోని లాల్ దర్వాజా మహంకాళి అమ్మవారికి బోనాలను సమర్పించడంతో ముగియనున్నాయి.లాల్ దర్వాజా శ్రీ సింహవాహిని మహంకాళి అమ్మవారి ఆలయంలో బోనాల ఉత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ రోజు తెల్లవారు జాము నుంచే అమ్మవారికి మహాభిషేకం, ధూప దీప నైవేద్యాలతో పూజలు జరుగుతున్నాయి. అమ్మవారికి బలిహరణం, అభిషేకం అనంతరం భక్తులు బోనాలను సమర్పించడం మొదలు పెట్టారు. ఉత్సవాల్లో భాగంగా ఆలయాన్ని అత్యంత సుందరంగా అలంకరించారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క్ సింహవాహిని అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ బోనం సమర్పించనున్నారు.






# హైదరాబాద్ అందరినీ ఆహ్వానిస్తోంది

## జాతీయ భాషపై చర్చ వేళ..

మన సాక్షి గొంతుక డెస్క్ దేశవ్యాప్తంగా జాతీయ భాషపై తీవ్ర చర్చనీయాంశంగా మారిన వేళ సీఎం రేవంత్ రెడ్డి ఆసక్తికర ట్వీట్ చేశారు.మహారాష్ట్రాలో మరాఠీ, కర్ణాటకలో కన్నడ, తమిళనాడులో తమిళం నేర్చుకోవాలని ఆయా ప్రాంతాల్లో ఇతర భాషలు మాట్లాడే వారిపై ఆందోళనకు దిగుతున్న విషయం తెలిసిందే. భాషల మధ్య చర్చలు జరుగుతుండగా తెలంగాణకు భాష, కులం, మతం సంబంధం లేకుండా ఎవరైనా రావొచ్చు అనే సంకేతాలను తెలంగాణ ప్రభుత్వం ఇస్తోంది. తాజాగా తెలంగాణ రైజింగ్-2047 పేరుతో వివిధ భాషల లిపితో కూడిన తెలంగాణ మ్యాప్ ఫోటో నెట్టింట వైరల్‌గా మారింది. అందులో తెలుగు హిందీ, ఇంగ్లీష్, ఉర్దూ, తమిళం, కన్నడ, ఫ్రెంచ్, స్పానిష్, జపనీస్ వంటి వివిధ దేశాలలోని భాషలతో 'స్వాగతం' అని రాసి ఉంది. 'హైదరాబాద్ అందరినీ ఆహ్వానిస్తోంది' అని పోస్టర్ టైటిల్‌తో పాటు తెలంగాణ రైజింగ్ -2047 లోగో, సీఎం రేవంత్ రెడ్డి ఫోటోతో పోస్టర్ విడుదల అయింది.లేబర్, ట్యాలెంట్ అనేది భాషపై ఆధారపడి ఉండని, ఆర్థిక అభివృద్ధే అవసరమని సీఎం రేవంత్ ఆర్థం చేసుకున్నారని ట్వీట్‌లో పేర్కొన్నారు. దీనిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. ఎక్స్ వేదికగా ఆ ట్వీట్‌ను రీ ట్వీట్ చేస్తూ ఆసక్తికర పోస్ట్ చేశారు.



# సింగర్ రాహుల్ కు రూ. కోటి నజరానా

మన సాక్షి గొంతుక డెస్క్ ఆస్కార్ అవార్డు పొందిన పాట పాడిన రాహుల్ సిప్లిగంజ్ కు తెలంగాణ ప్రభుత్వం రూ. కోటి నజరానా ప్రకటించింది. సొంత కృషితో ఎదిగిన రాహుల్..తెలంగాణ యువతకు రోల్ మోడల్‌గా నిలిచాడని సీఎం రేవంత్ రెడ్డి ఈ పురస్కారాన్ని ప్రకటించారు. రాహుల్ సిప్లిగంజ్, కాల భైరవ కలిసి పాడిన "నాటు నాటు" పాట ఉత్తమ ఒరిజినల్ సాంగ్ విభాగంలో ఆస్కార్ గెలుచుకుంది. మార్చి 2023 లో జరిగిన 95వ అకాడమీ అవార్డుల వేడుకలో వీరు ఈ పాటను ప్రదర్శించారు.

# రాజీనామా చేయ్యమంటే చేస్తా



మన సాక్షి గొంతుక డెస్క్ గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ మరోసారి షాకింగ్ కామెంట్స్ చేశారు బీజేపీ అధిష్టానం ఎలాంటి నిర్ణయం తీసుకుంటే దానికి కట్టుబడి ఉంటాను అని, ఎమ్మెల్యే పదవికీ బీజేపీ రాజీనామా చేయ్యమంటే చేస్తాను అని చెప్పారు.

# నాలుగు రోజులు భారీ వర్షాలు

మన సాక్షి గొంతుక డెస్క్ తెలంగాణలో రాగల నాలుగు రోజులు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం హెచ్చరించింది.



# జాతీయ భాష అవసరం లేదు

మన సాక్షి గొంతుక డెస్క్ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. హిందీ భాషకు సంబంధించి పలు కీలక వ్యాఖ్యలు చేసారు.భాష అనేది కేవలం మాట్లాడటానికి మాత్రమే కాదని సంస్కృతికి కూడా ఒక గుర్తింపు లాంటిదని కేటీఆర్ అన్నారు. దేశంలో 22 అధికారిక భాషలు, 300 అనాధికార భాషలు ఉన్నట్లు పేర్కొన్నారు.



# ఎంఎల్ఎపై దాడికి యత్నం

మన సాక్షి గొంతుక డెస్క్ కంటోన్మెంట్ ఎంఎల్ఎ శ్రీగణేష్‌పై పలువురు దుండగులు యత్నించారు. ఉస్మాని యా యూనివర్సిటీ పోలీసుస్టేషన్ పరిధిలోని మాణికేశ్వర్‌నగర్‌లో ఆదివా రం రాత్రి ఫలహారం బండి ఊరేగింపు సందర్భంగా ఘటన చోటుచేసుకుం ది.ఎంఎల్ఎ వాహనంపై 20మంది దాడికి యత్నించడమే కాకుండా గన్ మెన్ల వద్ద గన్‌లు లాక్కునేందుకు ప్ర యత్నించారని తెలిసింది

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# పెద్దపల్లి జిల్లా రామగుండం గోదావరిఖని లారీ ఓనర్ల సమస్య



మన// సాక్షి//గొంతుక//గోదావరిఖని//రామగుండం కార్పొరేషన్.లారీ యజమాన్యం. సభ్యులకు అండగా నేను ఉన్నాను ఎమ్మెల్లే రాజ్ ఠాకూర్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులైన లారీ కుటుంబ సభ్యులకు పూర్తిస్థాయిలో అందిస్తాను లారీ కుటుంబ సభ్యుల సమస్యలను ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తానుమీ ప్రతి సమస్యల పైన గతంలో పోరాటం చేశాను మీరందరూ అండగా ఉండి నాన్ను గెలిపించినందుకు లారీ కుడుమ సభ్యుల సమస్యలను పరిష్కారం చేయడం నా బాధ్యత అన్నారు ఈరోజు రామగుండం లారీ అసోసియేషన్ కార్యాలయంలో, ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ గ లారీ యజమానుల సంక్షేమ సంఘ సభ్యులతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వారు లారీ యజమానుల సమస్యలను సమీక్షించి, వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.లారీ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ, ఇందిరమ్మ రాజ్యంలో అందరికీ అందుతున్న సంక్షేమ ఫలితాలు తమకూ అందాలని, ముఖ్యంగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరారు. అదనంగా, టెండర్ లారీ వ్యవహారాల్లో స్థానిక లారీ యజమానులకు ప్రాధాన్యం ఇవ్వాలని, ఆర్ ఎఫ్.సి ఎల్ సంస్థలో అధికారులు తో చర్చించి తమకు మద్దతు కల్పించాలని ఎమ్మెల్యేను కోరారువెంటనే ఎమ్మెల్యే స్పందించి ఆర్ ఎఫ్ సి ఎల్ యజమాన్యంతో మాట్లాడి అవసరమైతే మీ అందరి సమస్య పరిష్కారం కోసం పోరాటం చేసి తీరుతా సమస్యను పరిష్కారం చేస్తా అన్నారు.అంతేకాక, హెచ్ కె ఆర్ సమస్యల పరిష్కారానికి గతంలో ఎమ్మెల్యే చేసిన కృషికి వారు కృతజ్ఞతలు తెలియజేశారు. సమావేశం సంతృప్తికరంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో లారీ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి సంబంధిత లారీ అసోసియేషన్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ కార్పొరేటర్లు వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులున్నారు

# తెలంగాణ సంస్కృతికి ప్రతీక అయిన బోనాల పండుగను
# ఘనంగా నిర్వహించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



మన సాక్షి గొంతుక// గోదావరిఖని//రామగుండం కార్పొరేషన్ మల్కాపూర్ గ్రామంలో అమ్మవారికి ప్రత్యేక పూజలుతెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి, సంస్కృతిక విలువలకు, మరియు భక్తి భావానికి ప్రతీకగా నిలిచే ఆషాఢ మాస బోనాల పండుగను ఘనంగా జరుపుకుంటున్న ఈ సందర్భంగా, స్థానిక ఎమ్మెల్యే శ్రీ రాజ్ ఠాకూర్ మల్కాపూర్ గ్రామంలోని పోచమ్మ తల్లిగారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా అమ్మవారి ఆశీస్సులు ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని, ప్రజలు సుఖసంతోషాలతో, ఆరోగ్యంగా, అభివృద్ధి బాటలో ముందుకు సాగాలని తల్లిని ప్రార్థించిన ఎమ్మెల్యే , ఆలయంలో భక్తులతో కలిసి పాల్గొని సంప్రదాయ పద్ధతుల్లో పూజలు చేశారు. ఆయన అమ్మవారి ఆలయ ప్రాంగణంలో శక్తిగా నినాదాలు చేయడంతో భక్తుల మధ్య భక్తిరసం ఉప్పొంగింది.ఈ పూజా కార్యక్రమం అనంతరం, గ్రామస్తుల నుండి వచ్చిన విజ్ఞాపనల నేపథ్యంలో, ఎమ్మెల్యే వెంటనే గ్రామ అభివృద్ధికి సంబంధించి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ముఖ్యంగా మల్కాపూర్ నుండి గంగానగర్ కు వెళ్లే ప్రధాన రహదారి మధ్యలో ఉన్న పాత కల్వర్టు పూర్తిగా శిథిలమైన స్థితిలో ఉండటంతో, ఆయన స్వయంగా ఆ ప్రాంతాన్ని సందర్శించి పరిస్థితిని సమీక్షించారు.పౌరుల రాకపోకలకు ఇబ్బంది కలిగిస్తున్న ఈ కాల్వ మార్గాన్ని వెంటనే పునర్నిర్మించాల్సిన అవసరం ఉన్నదని గుర్తించిన ఆయన, సంబంధిత శాఖ అధికారులను వెంటనే అక్కడికి పిలిపించి స్థల పరిశీలన చేయించారు. ప్రజల భద్రత, రవాణా సౌలభ్యం దృష్టిలో ఉంచుకుని, అత్యవసర చర్యలుగా నూతన కల్వర్టు నిర్మాణాన్ని తక్షణమే ప్రారంభించాలనే ఆదేశాలు ఇచ్చారు. అలాగే, పనులు వేగంగా పూర్తయ్యేలా రోజువారీ మానిటరింగ్ చేయాలని అధికారులకు సూచించారు.ఇది తెలంగాణ ప్రభుత్వ సంకల్ప బలానికి, ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే దిశగా తీసుకుంటున్న చర్యలకు అద్దం పడుతుంది. ప్రజల సమస్యల పట్ల ఎమ్మెల్యే అపారమైన నిబద్ధత, ప్రజల సంక్షేమం పట్ల ఆయనకు ఉన్న విలువలను ఈ సందర్భంగా మనం మరల గుర్తు చేసుకోవచ్చు.“బోనాల పండుగ మాకు ఒక ఆధ్యాత్మిక ఉత్సవమే కాదు %-% ఇది మన ఐక్యత, మన గొప్ప సంస్కృతి, మన విలువలకు నిదర్శనం. ఈ సందర్భం ప్రజలకు శుభం కలగాలని, అన్నివిధాలా అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నాను,” అని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అన్నారు.ఈ వేడుకలు ప్రజలతో మమేకమైన ఎమ్మెల్యే గారి ప్రజానేతల స్వభావాన్ని స్పష్టంగా ప్రతిబింబించాయి. భవిష్యత్తులో కూడా ప్రజల అభ్యున్నతికి కృషి చేస్తానని, ప్రజల సహకారంతో ప్రాంతాన్ని అభివృద్ధి మార్గంలో దూసుకెళ్తామని ఆయన స్పష్టం చేశారు.



# రామగుండం ఎన్టీపీసీ తెలంగాణ ప్రాజెక్టులో
# విలువచేసే సామాగ్రిపట్టివేత.

మన సాక్షి//గోదావరిఖని//గొంతుకరామగుండం కార్పొరేషన్ ఎ టి పి సి జ్యోతి నగర్ పోలీస్ స్టేషన్ తెలంగాణ ప్రాజెక్ట్ విలువైన సామాగ్రిని చోరికి గురయ్యా విలువైన వస్తువులు అనిఎన్టిపిసి హెచ్ఆర్ అధికారులు విషయం తెలియ చేశారు. బిజయ్ కుమార్ సిగ్గర్.ఎస్ఐ. టి ఉదయ్ కిరణ్ ఫిర్యాదు చేశాడు ప్రత్యేక టీమును ఆ ప్రాంతము స్క్రాప్ దుకాణాలు తకిని చేయగా మేడిపల్లి సెంటర్ సామాగ్రిని లభించగా స్వాధీనం చేసుకొని సామాగ్రి విలువ 2.80 లక్షల విలువ చేసే ఉంటుందని అన్నారు ఇందులో క్రషర్ హ్యామర్ వీటిని చోరీచేసిన వ్యక్తి హర్యానా ప్రాంతాలకు చెందిన వకీల్ గుర్తించినారు రెండో వ్యక్తి ఎన్టీపీసీ ప్రాంతాలకు చెందిన అనిల్ ను అదుపులో తీసుకున్నారు విచారించగా ఒక ట్రాక్టర్ జెసిపిని స్వాధీనం చేసుకుని ఎన్టిపిసి పోలీస్ స్టేషన్ విలువైన వస్తువులను తరలించి స్క్రాప్ దుకాణం యజమాని చాంద్ పాషా కేసు నమోదు చేసినట్లు ఎన్టిపిసి ఎస్ఐ ఉదయ్ కిరణ్ విషయలు వివరించారు




# చైతన్యపురి నగరపాలక సంస్థ పరిధిలోని
# 22వ డివిజన్ ప్రజల సమస్య

మన సాక్షి// గొంతుక//గోదావరిఖనిరామగుండం కార్పొరేషన్చైతన్యపురి కాలనీ లో ప్రజలు ఎదుర్కొంటున్న మురుగునీటి కాలువలు లేక ఇబ్బంది పడుతున్నారని ప్రస్తుతం వర్షాకాలంలో వర్షం నీరు మురుగునీరు నిలిచి దోమలకు ఆవాస యోగ్యముగా మారి అంటూ వ్యాధులు చికెన్ గున్యా మలేరియా టైఫాయిడ్ డెంగ్యూ వంటి ప్రాణాంతక వ్యాధులను గురికాకుండా జెసిబి సహాయంతో కాలువలను తవ్వించి నేటి నిల్వలు ఉండకుండా ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో డివిజన్ ఆఫీసర్ సాయి సానిటరీ ఇన్స్పెక్టర్ రంగు నాగభూషణం సహాయ పర్యవేక్షకుడు ఆడెపు శ్రీనివాస్ కాలనీవాసులు సంతోష్ సంపత్ రవి తదితరులు పాల్గొన్నారు

# ఖచ్చితంగా మీడియాపై దాడిగానే పరిగణిస్తాం..

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్



మన సాక్షి గొంతుక జులై 20 హైదరాబాద్ జర్నలిస్టు కేపీపై జరిగిన దాడిని మీడియాపై దాడిగానే భావిస్తామని ఇలాంటి ఆకృత్యాలకు పాల్పడే వారిని చట్టం ప్రకారం కఠినంగా శిక్షించాలని తెలంగాణ రాష్ట్ర బీసీ కార్యదర్శి.కేటీఆర్ సేన రంగారెడ్డి జిల్లా ప్రెసిడెంట్ జి విజయకుమార్ వాహనాలపై దాడి చేసే వారిని పిరికిపంద చర్యగా ఆయన పేర్కొన్నారు. ఏం ఆశించి ఏ ప్రయోజనం కోసం అగంతకులు దాడి చేశారు. తెలియాల్సిన అవసరం ఉందన్నారు. సమాజం ముందు ఇలాంటి వారి విపరీత పోకడలకు అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఉందన్నారు. భౌతిక దాడులకు పాల్పడాలని అనుకుంటే సమాజంలో శాంతిభద్రతలు ఉండవని ఇలాంటివి మంచి పద్ధతి కాదని సూచించారు. వాహనాన్ని ధ్వంసం చేసినంత సునాయాసంగా వ్యక్తుల ఆశయాలను ధ్వంసం చేయలేరని విజయ్ కుమార్ తెలిపారు. ఆశయాలే ఆయుధాలే అసాంఘిక శక్తులను వెంటాడుతాయని హెచ్చరించారు.



# మందకృష్ణ మాదిగ సన్నాహక సభను జయప్రదం చేయండి..

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జులై 20 హైదరాబాద్ వికలాంగుల పెన్షన్ రూ 6000 కు పెంచాలని , వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు నేత గీత బీడీ కార్మికుల పెన్షన్ రూ 4000 కు పెంచాలని, అలాగే పూర్తి స్థాయి కండరాల క్షీణత కలిగిన వారికి రూ 15000 పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 13న నిర్వహించబోయే వికలాంగుల చేయూత పెన్షన్దారుల మహా గర్జన ఛలో హైదరాబాద్ విజయవంతం చేయడానికైఈనెల 29న సన్నాక సభకు విచ్చేస్తున్న పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ గారి రాకను విజయవంతం చేయడం కోసం ఈరోజు రాత్రి 7 గంటలకు వికలాంగుల చేయూత పెన్షన్దారులతో సమావేశం %వీ౯ూా% నీరుకుల్ల గ్రామ అధ్యక్షులు అర్శం అనిల్ మాదిగ అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కందుకూరి సోమన్న మాదిగ జిల్లా ఇంచార్జ్ , గద్దల సుకుమార్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు హాజరై మాట్లాడారు.అనంతరం నీరుకుళ్ళ గ్రామ వికలాంగుల చేయూత పెన్షన్ దారుల కమిటీలు నియమించడం జరిగింది.





# అమ్మవారి చల్లని చూపు అందరిపై ఉండాలి.. లింగ్యా నాయక్

## పడమటి తండా గ్రామంలో బోనాల పండుగ

## డప్పుల దరువులు.... చిందులేసిన యువకులు

మన సాక్షి గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండలం పడమటి తండా గ్రామంలో... లింగ్యా నాయక్ %ఉ% మాజీ సర్పంచ్ అనిత రవి నాయక్ ఆధ్వర్యంలో... అమ్మవార్లకు పట్టు వస్త్రాలు ఉదయం 9 గంటల 30 నిమిషాలకు సమర్పించడం జరిగింది అనంతరం సాయంత్రం నాలుగు గంటల నుండి బోనాలు ప్రారంభమైతాయని లింగ్యా నాయక్ తెలియజేశారు..

లింగ్యా నాయక్ మాట్లాడుతూ.. అమ్మవారి చల్లని చూపు ప్రజలందరికీ ఉండాలని ఆషాడ మాస బోనాలు జాతరలో భాగంగా.. ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత బోనాల పండుగను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలియజేశారు.. ఈ యొక్క కార్యక్రమంలో.. మాజీ సర్పంచ్ అనిత రవి నాయక్, నేనెవత్ రాజు, ఇస్లావత్ రవి, సబవాత్ దేవుజా, సభావాత్ రవి, సభావాత్ రాములు, సబవాత్ తౌర్య, కాట్రవ హర్చాత్, కాట్రావత్ రాజు యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందిలి

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
సోమవారం 21 జులై 2025

# ఆనందోత్సవాల మధ్య నూతన రేషన్ కార్డుల పంపిణీ



ముస్తాబాద్ మన సాక్షి గుంతక ప్రతినిధి ఏర్పుల రాజు10 సంవత్సరాల కల నెరవేరిన సమయం లో పండగ వాతావరణంలో ఆనందోత్సవాల మధ్య జరిగిన నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంముస్తాబాద్ పట్టణ కేంద్రంలో %ూవీ=% గార్డెన్ ఫంక్షన్ హాల్లో నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి మరియు అధికారులు మాట్లాడుతూబిగత పది సంవత్సరాల కాలంలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వని అసమర్థ ప్రభుత్వం వాళ్ళది , వచ్చిన రెండు సంత్సరాల కాలంలోనే నిరంతర ప్రక్రియగా రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్న ఘనత మన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ%శీ%ది అన్నారురేషన్ కార్డు అనేది కేవలం పేద మధ్యతరగతి పేద బిడ్డల భావోద్వేగం అన్నారు. లబ్ధిదారుల కళ్ళల్లో ఆనందం చూస్తూ ఉంటే ఇన్నేళ్ల ఈ రాజకీయ జీవితంలో ఈరోజు చాలా ఆనందంగా ఉంది అన్నారుఈ ప్రజా ప్రభుత్వం కోటి మంది మహిళామూర్తులను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ముందుకు వెళ్తుంది , అందులో భాగంగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రతి ఇంటికి ఉచిత విద్యుత్ వడ్డీ లేని రుణాలు అందిస్తున్నాము అన్నారుబి మహిళలకు వడ్ల కొనుగోలు కేంద్రాలు ఇస్తే కొందరు బీఆర్ఎస్ నాయకులు అవహేళన చేశారు అయినా మన కలెక్టర్ మరియు ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి అన్ని వడ్ల కొనుగోలు కేంద్రాలను మహిళ మణులకు ఇచ్చి ఏ ఒక్క ఆటంకం లేకుండా ఆఖరి గింజ వరకు కొన్నారు చరిత్ర సృష్టించారు అన్నారుకాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ప్రజల మన్ననలను పొందుతుంటే కొందరికి కడుపు రగులుతుంది అన్నారు. అయినా కూడా ప్రజా ప్రభుత్వం ప్రజల సంక్షేమం గురించి రాష్ట్ర అభివృద్ధి గురించి నిరంతరం శ్రమిస్తూనే ఉంటుంది అన్నారుఈ కార్యక్రమంలో ఆర్డీవో డిసిఎస్ఓ ఏసిఎస్ఓ స్థానిక ఎమ్మార్వో మార్కెట్ కమిటీ చైర్మన్ సెస్ డైరెక్టర్ మాజీ ఎంపీటీసీలు వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మండల నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు ఎన్ ఎస్ యు ఐ నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారుబి



## బోనాల పండుగ సంబరాల్లో మాజీ కార్పొరేటర్ అర్జున్

బడంగ్‌పేట్,ప్రజా గొంతుకబడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 28వ డివిజన్ బోనాల పండుగ జాతరలా మారింది. శ్రీనిలయ కాలనీ, శ్రీ మారుతి నగర్, మాతృ కాలనీ, జనప్రియ కాలనీలలో బోనాల ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ సూర్ణగంటి అర్జున్ భక్తిశ్రద్ధలతో అమ్మవారి దర్శనం చేసుకొని ప్రత్యేక పూజలు చేశారు. స్థానికులు, కాలనీ వాసులతో కలిసి ఉత్సాహంగా పాల్గొని సమగ్ర అభివృద్ధికి అమ్మవారి ఆశీస్సులు కోరారు. ఈ కార్యక్రమంలో కర్ణకోట నరేష్, అమడపురం రాజు గౌడ్, ఇంద్రకంటి శ్రీనివాస్ గౌడ్, గిరిబాబు, మేళ పవన్ కుమార్, హర్షవర్ధన్ రెడ్డి, కిట్టు, తిరుపతయ్య, నాగభూషణ్, నారీమల్ల శ్రీనివాస్, వేణు, సాయి రెడ్డి, రవీందర్ గౌడ్, రమేష్ బాబు, డేవిడ్, గిరి, విటల్, రామారావు, ఫరీద్ భాయ్, కొండల్ రెడ్డి, కాటారం రాజు, అనిల్ తదితరులు పాల్గొన్నారు. ప్రతి కాలనీలో స్వాగతం, బంధుత్వంతో పండగకు హరీశభాసంగా కొనసాగినట్టు స్థానికులు తెలిపారు.

# రోడ్డున్నా..బస్సు రాదు





జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం 20 జులై మన సాక్షి గొంతుక (గంగాధర మధుసూదన్)పల్లె పల్లెకు ఆర్టీసీ బస్సు అన్న నినాదం ప్రకటనలకే పరిమితమవుతోంది. గొల్లపెల్లి మండలంలోని అబ్బాపూర్ గ్రామానికి వెళ్లేందుకు రోడ్డు సౌకర్యం ఉన్నా. బస్సు సౌకర్యం లేకపోవ డంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. తమ గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని సంబంధిత అధికారులు, ఎన్నిమార్లు విన్నవించుకున్నా ఫలితం లేదని గ్రామస్తులు వాపోతున్నారు. ప్రస్తుత పరిస్థి తుల్లో అబ్బాపూర్,బొంకూర్ వాసులు మండల కేంద్రానికి,బొంకూర్, అబ్బాపూర్ ఈ రెండు గ్రామాలకు ఉన్న రోడ్డుఇతర ప్రాంతాలకు వెళ్లాలన్నా నాలుగు కి.మీదూరంలో ఉన్న చిల్వకోడూర్ కు కాలినడకన వచ్చి బస్సు ఎక్కాల్సిందే. వెల్గటూర్ నుంచి జగిత్యాల ఒక్క బస్సు నడిపిస్తున్న ఆర్టీసీ అధికారులు మా గ్రామాల నుండి గతంలో నడిచిన బస్సు బొంకూర్, అబ్బాపూర్ నుండి గొల్లపెల్లి మండల కేంద్రంనికి మరియు జిల్లా కేంద్రానికి నడిపించాలని స్థానికులు మొరపెట్టుకుంటున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. ఊరికి వెళ్లేందుకు విశాలమైన రోడ్డు ఉన్నప్పటికీ, బస్సు సౌకర్యం ఎందుకు కల్పించడం లేదని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. ప్రజల ఇబ్బందుల దృష్ట్యా బస్సు నడిపించాలని అధికారులను గ్రామస్తులు కోరుతున్నారు.

### సురమల్ల సతీష్ అంబేద్కర్ సంఘం నాయకులు బొంకూరు గ్రామస్తులు



మా ఊరికి బస్సు నడిపించాలని ఆర్టీసీ అధికారులను కోరుతున్నా ఎవరు పట్టించుకుంటలేరు. మండల కేంద్రానికి జిల్లా కేంద్రానికి వెళ్లాలంటేచిల్వకోడూర్ పోయి ఏకల్సి వస్తోంది. బస్సు నడిపించి మా అవస్థలు తొలగించాడి సార్...

### కొక్కు లక్ష్మణ్ అబ్బాపూర్ గ్రామస్తులు



బొంకూర్ నుంచి చిల్వకోడూర్ వరకు బస్సు సౌకర్యం ఏర్పాటు చేసేందుకు పదేళ్ల క్రితమే డాంబర్ రోడ్డు పోశారు. రోడ్డు పోయించినా నాయకులు, అధికారులు బస్సు మాత్రం ఏర్పాటు చేయలేదు. బస్సు రానప్పుడు రోడ్డు ఉండి ఏం లాభం.

## బాధితుడికి ఎల్ వో సీ అంద జేసిన ఎం ఎల్ ఏ....



ఖిల్లా ఘనపూర్ మండల్. జులై 20 (మన సాక్షి గొంతుక ):వనపర్తి పట్టణం 13 వార్డ్ రాం నగర్ కు చెందిన సాయికిరణ్ కు వనపర్తి శాసన సభ్యుడు మెగా రెడ్డి శనివారం రూ. 2.50000 విలువ గల ఎల్ వో సీ ని అందజేశారు. తమ ఆర్థిక పరిస్థితి సరిగా లేదని మెరుగైన వైద్యం కోసం ప్రభుత్వ పరమైన ఎల్ వో సీ ని మంజూరు చేయించాలని ఎం ఎల్ ఏ ను కుటుంబ సభ్యులు కోరడం తో అందుకు సానుకూలంగా స్పందించి ఎల్ వో సీ ని మంజూరు చేయించారు. కార్యక్రమం లో వనపర్తి మున్సిపల్ మాజీ చైర్మన్ పుట్టపాకుల మహేష్ బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## యూరియాతో పాటు అన్ని రకాల ఎరువులను రైతులుకి అందుబాటులో ఉంచాలి



మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్ బోనకల్ మండలంలో వందలాది ఎకరాలలో పత్తి ఇతర వాణిజ్య పంటలు రైతులు సాగు చేస్తున్నారు. వారికి గత కొంతకాలంగా పంటలకు వెయ్యటానికి ఎరువులు సరైన టైంలో అందక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా మండలంలో యూరియా అందుబాటులో లేక ఆందోళన చెందుతున్నారు. రైతుల అవసరాన్ని దృష్టిలో పెట్టుకొని కొందరు ఇదే అదునుగా భావించి బ్లాక్ మార్కెట్ సృష్టించి ఎక్కువ రేట్లుకు ప్రైవేట్ డీలర్లు అమ్ముకుంటున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. రైతాంగానికి సరిపడా అన్ని రకాల ఎరువులను అందుబాటులో ఉండేటట్టుగా చూడాలని మండలంలో ఉన్న అన్ని షాపుల్ని,ముఖ్యంగా వ్యవసాయ శాఖ అధికారులు పర్యవేక్షణ చేయాలని కోరుతున్నాము ప్రభుత్వ విధానాల మూలంగా చివరికి ఎరువులు కూడా ఆధార్ కార్డుల ద్వారా తెచ్చుకునే దౌర్భాగ్య స్థితిని పాలకులు కల్పించారు. ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యూటీవో) చేరడం వల్ల భవిష్యత్తులో భారతదేశా రైతాంగానికి తీవ్రమైన నష్టం జరిగిందని రైతు కూలి సంఘాలు,సామాజికవేత్తలు, వ్యవసాయ శాస్త్రవేత్తలు మేధావులు,ఎంత చెప్పిన వినకుండా ప్రభుత్వాలు ఒప్పందాలు సంతకాలు చేసుకోవడం మూలంగా ఈరోజు దాని దుష్పరిణామాలు కళ్ళ ముందు కనపడుతున్నాయి రైతుల పంటలకు సరైన గిట్టుబాటు ధర లేక,అవసరం లేకపోయినా ఒప్పందాల్లో భాగంగా విదేశాల నుండి పంటలు దిగుమతి చేసుకునే పరిస్థితులు రావడం కారణంగా భారతదేశంలో పండిస్తున్న పంటలకు ధరలు లేక రైతులు అప్పుల పాలై రుణాల భారంతో చివరికి ఆత్మహత్య చేసుకుంటున్న పరిస్థితి నెలకొని ఉన్నది,మరొకపక్క అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తన దేశం ఎదుర్కొంటున్న ఆర్థిక సంక్షోభం నిరుద్యోగం ప్రజా వ్యతిరేక సమస్యల నుండి బయటపడటానికి ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేక సుంకాల పేరుతో అనేక దేశాలపై ఒత్తిడి తెస్తున్నాడు,వాటి ద్వారా వచ్చే ఆర్థిక ప్రయోజనాలు తన దేశంలో ఉన్న కార్పొరేట్ కంపెనీలకు లాభాలు చేకూర్చే పనే తప్ప మరొకటి కాదని,భారతదేశం కూడా అమెరికా ఒత్తిడికి లొంగకుండా ఉండాలని అట్లాగే దేశా ప్రజలకు నష్టం చేకూర్చే విధంగా వ్యవహరించవద్దని డిమాండ్ చేస్తున్నాం.

## బోనాల పండుగలో అర్జున్ ఆధ్యాత్మిక సందేశం



బడంగ్‌పేట్, జూలై 20 (మన సాక్షి గొంతుక ప్రతినిధి)బోనాల పండుగ సందర్భంగా బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 28వ డివిజన్‌లో పండుగ శోభా వృద్ధిగా కనిపించింది. శ్రీ నిలయ కాలనీ, శ్రీ మారుతి నగర్, మాతృశ్రీ కాలనీ, జనప్రియ కాలనీల్లో భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ సూర్ణగంటి అర్జున్ స్థానికులతో కలిసి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. పండుగ వేళ ప్రజల మధ్యకి వచ్చి అమ్మవారికి మొక్కులు తీర్చుకోవడం, పూజలలో పాల్గొనడం ఆయన ఆధ్యాత్మికతను ప్రతిబింబించిందని స్థానికులు అన్నారు. అదే సందర్భంలో మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే పటోళ్ల సబితా ఇంద్రారెడ్డి బోనాల కార్యక్రమానికి హాజరయ్యారు. అమ్మవారిని దర్శించుకున్న అనంతరం, ఆమెకు అర్జున్ శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ “బోనాలు తెలంగాణ ప్రజల ఆధ్యాత్మిక పరంపరను ప్రతిబింబించే పండుగ. అమ్మవారి ఆశీస్సులతో అందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నాను. ప్రజల సమస్యలు వినిపించిన అర్జున్ వినతులు గమనించాం. వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తాం,” అని తెలిపారు. అర్జున్ మాట్లాడుతూ“బోనాల పండుగ సంస్కృతిని, సామాజిక స్ఫూర్తిని ప్రజల్లో నాటుతుంది. అభివృద్ధి పథంలో గ్రామాలు–కాలనీలు నడవాలంటే ప్రభుత్వ యంత్రాంగం అందుబాటులో ఉండాలి. అందుకోసం ఎమ్మెల్యే గారికి విజ్ఞప్తులు అందించాం,” అని వివరించారు. ఈ కార్యక్రమంలో కర్ణకోట నరేష్, అమడపురం రాజు, ఇంద్రకంటి శ్రీనివాస్, మేళ పవన్ కుమార్, హర్షవర్ధన్ రెడ్డి, నారీమల్ల శ్రీనివాస్, గిరిబాబు, కిట్టు, తిరుపతయ్య, వేణు, రవీందర్, రమేష్ బాబు, డేవిడ్, కొండల్ రెడ్డి, కాటారం రాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అర్జున్ ప్రజలతో మమేకమవుతూ, సామాజిక బాధ్యతను చాటారని పలువురు అభిప్రాయపడ్డారు. బోనాల పండుగలో ఆధ్యాత్మికతతో పాటు అభివృద్ధికి నూతన దిశగా నడిపే సంకల్పం ఈ కార్యక్రమం ద్వారా ప్రతిఫలించిందని ప్రజలు వ్యాఖ్యానించారు.

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
# మన సాక్షి
గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ






## అంతర్జాతీయ గైనకాలజిస్ట్ ల సదస్సు
## లో కోరుట్ల డాక్టర్‌స్వీతీ అనూప్ రావు

మన సాక్షి గొంతుక కోరుట్ల జులై 19 : ఆదివారం హైదరాబాద్ లో నిర్వహించిన అంతర్జాతీయ గైనకాలజిస్టుల సదస్సులో కోరుట్ల డాక్టర్ స్వీతీ అనూప్‌రావు కు ప్రసంగించే అవకాశం లభించింది. " మహిళలు పునరుత్పత్తి " వ్యవస్థ పై ఆమె మాట్లాడిన అంశాలు అంతర్జాతీయ సదస్సులో పాల్గొన్న వైద్యులను ఆకట్టుకున్నాయి. సుమారు 18 వేల మంది వైద్యులు పాల్గొన్న ఈ సదస్సులో కోరుట్ల సీనియర్ గైనకాలజిస్ట్ డాక్టర్ స్వీతీ అనూప్ రావుకు ప్రసంగించే అవకాశం దక్కడం విశేషం. అంతర్జాతీయ సదస్సులో కోరుట్ల డాక్టర్ కు అవకాశం దక్కడం పై జగిత్యాల కోరుట్ల మెట్పల్లి ఐఎంఏ ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.

## అంగరంగ వైభవంగా
## నాగిళ్ల వెంకట్ జన్మదిన వేడుకలు




కేశంపేట, జూన్ 20 (మన సాక్షి గొంతుక ప్రతినిధి):కేశంపేట మండలంలోని లింగం ధన గ్రామానికి చెందిన ప్రవేట్ లెక్చరర్, ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అనుచరుడు నాగిళ్ల వెంకట్ జన్మదిన వేడుకలు ఆదివారం నాడు షాద్ నగర్ లో అంగరంగ వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి బీజేపీ నాయకులు వంశీ, మురలీధర్ రెడ్డి, వి. శశికుమార్ గౌడ్, జీ. పాండు తదితరులు హాజరయ్యారు. వారు వెంకట్‌కు శాలువా కప్పి, పూలమాలలతో సత్కరించి, కేక్ కట్ చేయించారు. అనంతరం జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాగిళ్ల వెంకట్ మాట్లాడుతూ జన్మదినం ఒక్క వేడుక కాదు. ఇది ప్రజల కోసం మరింత సమర్పణతో ముందుకెళ్లాలనే ఆత్మపరిశీలన చేసే రోజు. ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి గారు నాపై చూపిన నమ్మకానికి సద్వినియోగం చేసుకుంటాను. విద్య, ఆరోగ్యం, సామాజిక సేవ రంగాల్లో నా సేవల్ని కొనసాగిస్తాను," అని తెలిపారు. పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ వెంకట్ భవిష్యత్‌లో సామాజిక సేవలో ముందుండే నాయకుడిగా ఎదుగుతాడని ఆశిస్తున్నాం," అని పేర్కొన్నారు. ఈ వేడుకలో స్థానిక యువకులు, అభిమానులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. హర్షాతిరేకంతో, ఉత్సాహభరిత వాతావరణంలో ఈ వేడుకలు జరగడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. శుభాకాంక్షలు అందించిన ప్రతి ఒక్కరికి వెంకట్ కృతజ్ఞతలు తెలిపారు.




## బొక్కలగుట్ట ఊరు సమస్యలను తీరుస్తా
### కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి


మన సాక్షి గొంతుక ప్రతినిధి: రామకృష్ణాపూర్, జూలై 20. మందమర్రి మండల బొక్కలగుట్ట గ్రామ పంచాయతీ పరిధిలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తామనని రాష్ట్ర కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి హామీ ఇచ్చారు. ఆదివారం బొక్కలగుట్టలో గ్రామంలో పర్యటించి గ్రామ సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. ప్రజలు తమ గ్రామంలో ఉన్నటువంటి సమస్యలపై మంత్రికి వినతిపత్రం అందజేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ... గ్రామంలో రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, అంతర్గత సమస్యలను తీరుస్తానని పేర్కొన్నారు. గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకొస్తే తక్షణమే సంబంధిత అధికారులతో చర్చించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. అనంతరం గ్రామస్తులు మంత్రిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, నాయకులు, మాజీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# బోనాల ఉత్సవాల్లో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి



ఫరూక్‌నగర్, జూన్ 20 (మన సాక్షి గొంతుక ప్రతినిధి):ఫరూక్‌నగర్ మండలంలోని బీమారం గ్రామం బోనాల వేడుకలతో పండుగ వాతావరణంలో కళకళలాడింది. గ్రామదేవతలకు భక్తిశ్రద్ధలతో బోనాలుసమర్పిస్తూ గ్రామస్థులు విశేషంగా పాల్గొన్నారు. పోతరాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాలతో ఊరంతా పండుగ శోభను సంతరించుకుంది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ "భక్తిశ్రద్ధలతో బోనాలను సమర్పించడం మన సంప్రదాయానికి చిహ్నం. ఈ పండుగ మన సంస్కృతి, సామాజిక ఐక్యతకు ప్రతిరూపం," అని తెలిపారు. ఈ వేడుకల సందర్భంగా బీఆర్‌ఎస్ యువనాయకుడు రాఘవేందర్ గౌడ్ జన్మదినం జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ చేతులమీదుగా గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలకు స్మార్ట్ టీవీని అందజేశారు. గ్రామస్థులు ఈ సేవా కార్యక్రమాన్ని ప్రశంసించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ "యువత సేవా దృక్పథంతో ముందుకు రావడం అభినందనీయం. రాఘవేందర్ గౌడ్ చేసిన దానం విద్యాభివృద్ధికి ఉపయోగపడుతుంది," అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వీరేశం గుప్త, కుమ్మరి మహేష్, కే. రాఘవేందర్ యాదవ్, గిరిబాబు, టీ. ప్రశాంత్ గౌడ్, పి. శ్రీనివాస్, నీలం జగన్, వై. యాదయ్య, బాల్ రాజ్, దినేష్ సాగర్, శివాచారి, సుధీర్, మధు, అన్వారి రాజు తదితరులు పాల్గొన్నారు. గ్రామస్థులు మాట్లాడుతూ "పూజా కార్యక్రమాల మధ్యలో సామాజిక సేవను మిళితం చేసిన ఈ వేడుకలు యువతకు ఆదర్శంగా నిలవాలి," అని పేర్కొన్నారు.

## గడి గురుజు ప్రాంతంలో నూతన కట్టడాలకు అనుమతి


Government of Telangana

From
The Director,
Department of Heritage Telangana,
Gunfoundry,
Hyderabad.

To
The Commissioner,
Municipal Council, Korutla,
Jagtial District.

Lr.Rc.No. S1/974/2013, Date: 03-07-2025

Sir,

Sub:- Department of Heritage Telangana - Protection of Ancient Structures - Ancient Gates (3), Burujus (2) and Koneru at Korutla, Jagityal District – Clarification – Submitted - Regarding.

Ref:- Letter No. G1/2037/2017, dated 03.01.2025, received from the Commissioner, Municipal Council, Korutla.

*****

With reference to letter cited above, the Tahsildar, Korutla, has provided the boundary particulars, specifying a minimum area of 15 feet width all around the structures, namely the Ancient Gates (3), Burujus (2), and Koneru at Korutla, Jagityal District (formerly Karimnagar District), for their protection vide letter No. B/2153/2013, Dated: 18.07.2014. (Copy enclosed)

Therefore, the Commissioner is hereby informed not to issue any permissions for construction or other activities within 15 feet of the above structures, as per the boundaries fixed by the Tahsildar, Korutla. Permission grant to construction a house in the remaining area, shall take necessary steps his end.

Sd/- Jayesh Ranjan, I.A.S.,
Director

Copy to:
The District Collector, Jagtial District for information.

//t.c.b.o.//
B. Gangad 3/7/2025
Assistant Director (T)

మన సాక్షి గొంతుక కోరుట్ల జులై 20: కోరుట్ల పట్టణంలోని గడి గురుజు ప్రాంతంలో మూడు వందల ఫీట్ల లోపు నూతన కట్టడాలకు ప్రభుత్వం అనుమతి ఇవ్వక పోవడంతో కోరుట్ల గడి గురుజు ప్రాంత ప్రజలు ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కు తెలియ చేయగా....స్పందించిన ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ 12-02-2025 రోజున ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావును కలిసి ఇట్టి విషయం తెలియ చేయగా మంత్రి స్పందించి ఆ విషయంపై పూర్తి స్థాయిలో విచారించి ఆ ప్రాంతంలో మెమో 8/2153/2013 ప్రకారం గడి గురుజు ప్రాంతంలో పదిహేను (15) ఫీట్ల పరిధిలో ఎలాంటి నిర్మాణాలు ఇతర కార్యకలాపాలు అనుమతులు జారి చేయవద్దని మున్సిపల్ కమిషనర్ కు తెలియజేశారు. మిగిలిన ప్రాంతంలో అనగా పదిహేను ఫీట్ల పరిధి దాటి ఇళ్ళు నిర్మించు కోవడానికి అనుమతులు జారీ చేయాలని వాటికి అవసరమైన చర్యలు తీసుకోవాలని జగిత్యాల కలెక్టర్ మరియు మున్సిపల్ కమిషనర్ కు జయేష్ రంజన్ ఆర్డినెన్స్ జారిచేసారు. ఇట్టి విషయంలో ఎమ్మెల్యే అభ్యర్థనను మన్నించి పదిహేను ఫీట్ల పరిధి దాటి ఇళ్ల నిర్మాణం చేపట్టు కోవచ్చని తెలిపిన మంత్రి జూపల్లి కృష్ణా రావుకి కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కృతజ్ఞతలు తెలియజేశారు.. ఈ విషయం స్థానిక కోరుట్ల గడి గురుజు కాలనీ వాసులకు తెలియజేయగా వారు కోరుట్ల ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బోనాల పండుగ:
### శంకర్‌పల్లి మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బోనాల పండుగని శంకర్‌పల్లి మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్ అన్నారు. ఆదివారం పట్టణ పరిధిలో ఆషాడమాస బోనాలు ఘనంగా జరిగాయి. పోచమ్మ, ముత్యాలమ్మ అమ్మవార్లకు మాజీ చైర్పర్సన్ ప్రత్యేక పూజలు చేసి, అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు ఆమెను అమ్మవారి శేష వస్త్రంతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. మహిళలు అమ్మవార్లకు అధిక సంఖ్యలో బోనాలు సమర్పించారు. పోతురాజుల విన్యాసాలు పలువురిని అలరించాయి. సీఐ శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ వెంకట్రాంరెడ్డి, మాజీ కౌన్సిలర్ సంధ్యారాణి అశోక్ కుమార్, మాజీ కోఆప్షన్ సభ్యురాలు రజిని శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లు, వివిధ పార్టీల నాయకులు, పలు వార్డుల ప్రజలు ఉన్నారు.

# బోనమెత్తిన కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి
### క్యాత న్ పల్లిలో అంగరంగ వైభవంగా గాంధారి మైసమ్మ బోనాల జాతర
## మొక్కులు చెల్లించుకున్న ప్రముఖులు



మన సాక్షి గొంతుక ప్రతినిధిరామకృష్ణాపూర్, జూలై 20.ఆషాఢ మాసం చివరి ఆదివారం క్యాతన్ పల్లి మున్సిపాలిటీ బొక్కలగుట్ట జాతీయ రహదారి సమీపంలో గాంధారి మైసమ్మ బోనాల జాతర అంగరంగ వైభవంగా జరిగింది. రాళ్ల వాగు ఒడ్డున అమ్మవారి బోనంను నెత్తిన ఎత్తుకొని మైసమ్మ ఆలయంలో సమర్పించారు. రాష్ట్ర కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, పోతురాజుల విన్యాసాలు చేస్తుండగా జోగినిలు భక్తి పారవశ్యంతో అమ్మవారికి బోనం సమర్పించారు. డబ్బు చప్పుళ్ళు వాయిద్యాల నడుమ సుమారు 250 బోనాలతో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో బోనం సమర్పించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ప్రత్యేక క్యూ లైన్ ఏర్పాటు చేశారు నిర్వాహకులు. జాతరలో ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా మంచిర్యాల డీసీపీ భాస్కర్, ఏసిపి రవికుమార్, అధ్వర్యంలో మందమర్రి సీఐ శశిధర్ రెడ్డి సారధ్యంలో రామకృష్ణాపూర్ ఎస్సై రాజశేఖర్ గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు. కలకాలం సల్లంగ చూడమ్మా మైసమ్మ అని తల్లిని వేడుకొని మొక్కులు చెల్లించుకున్నారు భక్తులు






RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
సోమవారం 21 జులై 2025

# భక్తి శ్రద్ధలతో గ్రామ దేవతలకు బోనాలు

అమ్మవారి చల్లని చూపు గ్రామ ప్రజలందరికీ పైన ఉండాలి.. పిఏసిఎస్ చైర్మన్ మంచే పాండు యాదవ్

డప్పుల దరువులతో.. బోనాల ముందు చిందులేసిన భక్తులు..

పెద్దపులి నాగారం గ్రామంలో అంగరంగ వైభవంగా బోనాల పండుగ మాజీ సర్పంచ్ బండారి లావణ్య లింగం ముదిరాజ్





మన సాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో.. పిఏసిఎస్ చైర్మన్ మహేశ్వరం మంచే పాండు యాదవ్, గ్రామ మాజీ సర్పంచ్ బండారి లావణ్య లింగం ముదిరాజ్ ఆధ్వర్యంలో... బోనాల పండుగ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా... బోనం నాని ఆధ్వర్యంలో... గ్రామంలో.. ఉదయం 9 గంటల 30 నిమిషాలకు ఎల్లమ్మ తల్లి లంద బోనాల దగ్గర పట్టు వస్త్రాలు సమర్పించడం జరిగింది అనంతరం.. 3 గంటల 30 నిమిషాలకు పోతురాజు బోనం పెద్ద ఎత్తున గ్రామ పెద్దల ఆధ్వర్యంలో.. తీయడం అనంతరం మ్యాతర్ బోనం తీసిన వెంటనే.. బోనం నాని ఆధ్వర్యంలో.. బోనాలు ప్రతి ఒక్క కాలనీ నుండి చత్రపతి శివాజీ మహారాజ్ చౌరస్తా దగ్గరికి చేరుకున్న తర్వాత.. అన్ని బోనాలు బోనం నాని ఆధ్వర్యంలో.. కోట మైసమ్మ తల్లికి మరియు మైసమ్మ తల్లికి, పోచమ్మ తల్లికి, ఇలా గ్రామదేవతలకు భక్తులు భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించుకోవడం జరిగింది ఈ సందర్భంగా మంచే పాండు యాదవ్ మాట్లాడుతూ... అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని సమృద్ధిగా వర్షాలు కురిసి పాడిపంటలతో సంతోషంగా ఉండాలని కోరుకుంటున్నారు అని తెలియజేశారు.. మాజీ సర్పంచ్ బండారి లావణ్య లింగం ముదిరాజ్ మాట్లాడుతూ... గ్రామంలో ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో ఎంతో ఘనంగా అమ్మవార్లకు బోనాలు సమర్పించిన భక్తులకే కాకుండా కొన్ని అనివార్య కారణాలవల్ల బోనాలు సమర్పించుకొని వారి పైన కూడా గ్రామదేవతల ఆశీస్సులు ఉండాలని తెలియజేశారు... ఈ యొక్క కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, మాజీ ఉపసర్పంచ్లు,మాజీ వార్డు మెంబర్లు, వివిధ యూత్ నాయకులు, దేవదాయ శాఖ కమిటీ సిబ్బంది, అంబేద్కర్ సంఘం నాయకులు, ముదిరాజ్ సంఘం నాయకులు, వివిధ పార్టీ నాయకులు గ్రామ శాఖ అధ్యక్షులు, మరియు స్వచ్ఛంద సేవ సంస్థ నాయకులు, గ్రామ పెద్దలు యువకులు హిందూ భక్తులు ఈ యొక్క కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయడం జరిగింది అని పిఏసిఎస్ చైర్మన్ మంచి పాండు యాదవ్ తెలియజేయడం జరిగింది



## నూతన వస్త్రాలంకరణ వేడుకకు హాజరైన మండల కాంగ్రెస్ నాయకులు

మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్మధిర మండలం కృష్ణాపురం గ్రామంలో యువజన కాంగ్రెస్ నాయకులు కాపారపు బాలాజీ స్వప్న దంపతుల కుమార్ కుమారుడు లోచన కుమార్ నూతన వస్త్రాలంకరణ పంచల వేడుకకు హాజరై చిరంజీవులను ఆశీర్వదించిన మధిర మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్,మాజీ సర్పంచ్ మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు కర్నాటి రామారావు,మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు నిడమానూరు వంశీకృష్ణ, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు అద్దంకి రవికుమార్,వేల్పుల చెంచయ్య,ఆత్మ కమిటీ డైరెక్టర్ దుంప వెంకటేశ్వర రెడ్డి,మండల బీసీ సెల్ అధ్యక్షులు చిలివేరు బుచ్చిరామయ్య,మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆవుల కిరణ్ కుమార్,గ్రామ శాఖ అధ్యక్షులు పోచేపల్లి శంకర్రావు,గ్రామ కాంగ్రెస్ నాయకులు కొత్తపల్లి నరసింహారావు,వెంకట్రావు,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పోచేపల్లి సురేష్,యూత్ నాయకులు పోచేపల్లి గోపి,కోట డేవిడ్,దూదేకుల జానీ,సాకే దుర్గ,పాముల విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వాహనం ఢీకొని ఒరిగినవిద్యుత్ స్తంభం



జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం 20 జులై మన సాక్షి గొంతుక (గంగాధర మధుసూదన్)జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం లొత్తునూరు గ్రామంలో రహదారి పైఏర్పాటు చేసిన విద్యుత్ హైమాస్ లైట్ స్తంభాన్నిఆదివారం ఉదయం గుర్తుతెలియని వాహనంనియంత్రణ కోల్పోయి ఢీ కొట్టి పరారైంది.దీంతోవిద్యుత్ స్తంభం ఒక పక్కకు ఒరిగింది.వేకువజామునకావడంతో పెద్ద ప్రమాదం తప్పిందని గ్రామస్థులుపేర్కొన్నారు.విద్యుత్ శాఖ అధికారులు స్పందించిస్తంభాన్ని సరిచేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.దీని పై పోలీస్ లకు తెలిపినటు సమాచారం.




## దేవేందర్ నగర్ ఫేజ్ 2 అధ్యక్షుడిగా చిన్నం గణేష్

### కాలనీ అభివృద్ధి కోసం కృషి చేస్తా

మేడిపల్లి/మనసాక్షి గొంతుకబోడుప్పల్ కార్పొరేషన్ 13 వ డివిజన్ దేవేందర్ నగర్ ఫేజ్ 2 కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా చిన్నం గణేష్ విజయం సాధించాడు. అదివారం కాలనీ అసోసియేషన్ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో ఎన్నికల అధికారులు ఎన్నికలు నిర్వహించారు. అధ్యక్ష పదవికి ఇద్దరు అభ్యర్థులు పోటి పడగా చిన్నం గణేష్ కు 220 ఓట్లు రాగ సమీప ప్రత్యర్థి భగవంతం కు ఓట్లు 36 పోలాయ్యాయి,చెల్లని ఓట్లు పోలినట్లు తెలిపారు.ఈ మేరకు ఎన్నికల అధికారులు బైరుగౌండ మల్లేష్, సీసాల సత్తయ్య,చల్లా నరసింహులు,రవి,సుధాకర్ లు ఎన్నికల అధికారులుగా వ్యవహరించారు. అనంతరం చిన్నం గణేష్ విజేతగా నిలిచినట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ కాలనీ అధ్యక్షుడిగా ఎన్నిక కావడానికి దోహద పడిన కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, పోగుల నరసింహ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ 13 వ డివిజన్ ఇంచార్జ్ జెన్న రాజు లకు ధన్యవాదాలు తెలిపారు.అనంతరం ఆయన మాట్లాడుతూ కాలనీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు అధిక సంఖ్యలో పాల్గొని సంబరాలు జరుపుకున్నారు.


## ఆనందోత్సవాల మధ్య నూతన రేషన్ కార్డుల పంపిణీ




ముస్తాబాద్ మన సాక్షి గుంతక ప్రతినిధి ఏర్పుల రాజు

పది సంవత్సరాల కల నెరవేరిన సమయం లో పండగ వాతావరణంలో ఆనందోత్సవాల మధ్య జరిగిన నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంముస్తాబాద్ పట్టణ కేంద్రంలో ఏ ఎం ఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్లో నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగింది.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి మరియు అధికారులు మాట్లాడుతూబిగత పది సంవత్సరాల కాలంలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వని అసమర్థ ప్రభుత్వం వాళ్ళది , వచ్చిన రెండు సంత్సరాల కాలంలోనే నిరంతర ప్రక్రియగా రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్న ఘనత మన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ%శీ%ది అన్నారుబిరేషన్ కార్డు అనేది కేవలం పేద మధ్యతరగతి పేద బిడ్డల భావోద్వేగం అన్నారు. లబ్ధిదారుల కళ్ళల్లో ఆనందం చూస్తూ ఉంటే ఇన్నేళ్ల ఈ రాజకీయ జీవితంలో ఈరోజు చాలా ఆనందంగా ఉంది అన్నారుబిఈ ప్రజా ప్రభుత్వం కోటి మంది మహిళామూర్తులను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ముందుకు వెళ్తుంది , అందులో భాగంగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రతి ఇంటికి ఉచిత విద్యుత్ వడ్డీ లేని రుణాలు అందిస్తున్నాము అన్నారుబి మహిళలకు వడ్ల కొనుగోలు కేంద్రాలు ఇస్తే కొందరు బీఆర్ఎస్ నాయకులు అవహేళన చేశారు అయినా మన కలెక్టర్ మరియు ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి అన్ని వడ్ల కొనుగోలు కేంద్రాలను మహిళ మణులకు ఇచ్చి ఏ ఒక్క ఆటంకం లేకుండా ఆఖరి గింజ వరకు కొన్నారు చరిత్ర సృష్టించారు అన్నారుబికాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ప్రజల మన్ననలను పొందుతుంటే కొందరికి కడుపు రగులుతుంది అన్నారు. అయినా కూడా ప్రజా ప్రభుత్వం ప్రజల సంక్షేమం గురించి రాష్ట్ర అభివృద్ధి గురించి నిరంతరం శ్రమిస్తూనే ఉంటుంది అన్నారుబిఈ కార్యక్రమంలో ఆర్డీవో డిసిఎస్ఓ ఏసిఎస్ఓ స్థానిక ఎమ్మార్వో మార్కెట్ కమిటీ చైర్మన్ సెస్ డైరెక్టర్ మాజీ ఎంపీటీసీలు వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మండల నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు ఎన్ ఎస్ యు ఐ నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారుబి

## గాంధారి మైసమ్మ ను దర్శించుకున్న బీజేపీ నాయకులు



మన సాక్షి గొంతుక ప్రతినిధి: రామకృష్ణాపూర్, జూలై 20. బొక్కలగుట్ట గాంధారి మైసమ్మ బోనాల జాతర సందర్భంగా అమ్మవారిని దర్శించుకొన్న బీజేపీ జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్, రామకృష్ణాపూర్ పట్టణ అధ్యక్షులు ఠాకూర్ ధన్ సింగ్ లు మొక్కులు సమర్పించున్నారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ....చెన్నూరు నియోజకవర్గం, మంచిర్యాల జిల్లా ప్రజలపై అమ్మవారు చల్లని చూపు కొనసాగించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమం లో జిల్లా ప్రధానకార్యదర్శి దుర్గం అశోక్, డి వి దీక్షితులు, దేవరానేని సంజీవరావు, జనార్దన్, కోటపల్లి మండల మాజీ అధ్యక్షులు రామన్న తదితరులు పాల్గొన్నారు.



## ప్రతిఆదివారం మటన్, చికెన్ వండుతాంకానీ బోనాలరోజు వంటరుచి వేరే స్థాయిలోఉంటుంది!

సరూర్నగర్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి

మన సాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం సరూర్నగర్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి మాట్లాడుతూ... ప్రతి ఆదివారం మటన్,చికెన్ వండడం మా ఇంటిలో సాధారణంగా జరగే విషయం.అయితే అదే వంటను బోనాల పండుగరోజున,దేవుడికి నైవేద్యంగా,భక్తిశ్రద్ధలతో తయారు చేస్తే ఆ వంటకి వచ్చే రుచి మాటల్లో చెప్పలేనంత ప్రత్యేకంగా అనిపిస్తుంది.దేవుడికి అర్పించే ప్రసాదంగా భావించి చేసిన వంటలో ఒక పవిత్రత,నిస్వార్థత,ఆరాధన భావం కలిసిపోతాయి.ఇదే కారణంగా బోనాల రోజు వంటలో రుచి కేవలం మసాలాల వలన కాకుండా మనసు నిండిన శ్రద్ధ వల్లనూ రావచ్చని మా కుటుంబ సభ్యుల అభిప్రాయం.నేను వెజిటేరియన్ అయినప్పటికీ,మా ఇంట్లో వారు చెప్పే ఈ అనుభూతిని గౌరవంగా పంచుకుంటున్నాను.మీ ఇంట్లో కూడా ఇలా అనిపిస్తుందా..?

## ముత్యాల పోచమ్మ అమ్మవారికి బోనాల పండగ



మన సాక్షి గొంతుక కోరుట్ల జులై 20:

ఆషాఢ మాసం బోనాల పండగ కార్యక్రమంలో భాగంగా ఆదివారం కోరుట్ల పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మాదిగ యువజన సంఘం ఆధ్వర్యంలో ముత్యాల పోచమ్మ అమ్మవారికి బోనాల పండగ అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగినది ఇట్టి కార్యక్రమం సందర్భంగా ప్రజా సంఘాల జేఏసి నాయకులు తెలంగాణ అంబేద్కర్ సంఘాల రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ , కౌన్సిలర్ మోర్తాడ్ లక్ష్మీనారాయణ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు చెట్పల్లి లక్ష్మణ్ సంఘ సభ్యులు న్యాయవాది చిట్యాల లచ్చయ్య సంఘం అధ్యక్షులు శనిగారపు రాజేశం సంఘ సభ్యులు మహిళలు అత్యధిక సంఖ్యలో ఇట్టి కార్యక్రమంలో పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించినారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆనవాయితీగా ఆషాఢ మాసం ముత్యాల పోచమ్మకు బోనాలు సమర్పించడం చేయడం జరుగుచున్నది ప్రజలందరూ సుఖ సంతోషంగా ఉండాలని అదేవిధంగా వర్షాలు సకాలంలో కురిసి వ్యవసాయ రంగంలో పంటలన్నీ సకాలంలో పండాలని రైతులు ప్రజలు సంఘ సభ్యులు కూలీలు అందరూ బాగుండాలని అమ్మవారిని కోరుకోవడం జరిగింది.



## కొత్తపేటలో భక్తిశ్రద్ధలతో బోనాల పండుగ పోతురాజు వేషధారణతో ఊరంతాఆధ్యాత్మికశోభ

బోనాల శోభాయాత్ర గ్రామానికి ప్రధాన ఆకర్షణ



కేశంపేట, జూన్ 20 (మన సాక్షి గొంతుక ప్రతినిధి):శ్రావణ మాసం ఆరంభాన్ని పురస్కరించుకొని కేశంపేట మండలంలోని కొత్తపేట గ్రామం ఆదివారం ఉదయం నుంచే బోనాల ఉత్సవం సంబరాల్లో మునిగిపోయింది. గ్రామదేవతకు బోనాలను సమర్పిస్తూ భక్తులు ఆటపాటలతో, సంప్రదాయ వేషధారణతో పండుగను జరుపుకున్నారు.పోటురాజు వేషధారణ, డప్పుల శబ్దం, పల్లె సంస్కృతిని ప్రతిబింబించే నృత్యాలు %-% ఇవన్నీ కలిసి ఊరంతా పండుగ ఉత్సాహాన్ని రెట్టింపు చేశాయి. గ్రామంలో ఊరేగింపుగా సాగిన బోనాల శోభాయాత్ర విశేష ఆకర్షణగా నిలిచింది.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ నవీన్ కుమార్, మాజీ కోఆప్షన్ సభ్యుడు జమాల్ ఖాన్, ఇతర ప్రజాప్రతినిధులు, నాయకులు, స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. గ్రామస్తుల ఐక్యత, సంప్రదాయాల పట్ల భక్తి నిబద్ధత ఈ వేడుకల ద్వారా స్పష్టంగా వ్యక్తమయ్యింది.అమ్మవారి ఆశీస్సులతో గ్రామ ప్రజలకు ఆరోగ్యం, శాంతి, అభివృద్ధి చేకూరాలని అందరూ ప్రార్థించారు.బోనాల పండుగ %-% భక్తి, భౌతిక వికాసానికి మధ్య కలయికగా మారుతోందని పలువురు అభిప్రాయపడ్డారు.



## ఖిల్లా మైసమ్మ అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి సీతక్క

మన సాక్షి గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం లో తెలంగాణ రాష్ట్ర బోనాల పండుగను పురస్కరించుకొని మహేశ్వరం నియోజకవర్గంలోని రామకృష్ణాపురం డివిజన్‌లో గల ఖిల్లా మైసమ్మ అమ్మవారిని తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి మంత్రి సీతక్క దర్శించుకున్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ తరపున అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు.ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, టీపీసీసీ సభ్యుడు దేప భాస్కర్ రెడ్డి,డివిజన్ అధ్యక్షులు,మండల అధ్యక్షులు,యువజన కాంగ్రెస్ నాయకులు,ఎన్ఎస్‌యూఐ,మహిళా కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో జరిగింది.



## మంత్రి సీతక్కను సన్మానించిన... సమతా ప్రకాష్

మహేశ్వరం నియోజకవర్గంలో మహిళా విభాగం అధ్యక్షురాలు సమత ప్రకాష్

మన సాక్షి గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ రామకృష్ణాపురం డివిజన్లో కిల్లా మైసమ్మ అమ్మవారి బోనాల పండుగ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సీతక్క రావడంతో.. మహేశ్వరం నియోజకవర్గం మహిళ అధ్యక్షురాలు సమత ప్రకాష్ మంత్రి సీతక్కను ఘనంగా సన్మానించడం జరిగింది రాష్ట్ర ప్రభుత్వం తరఫున అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించడం జరిగింది బోనాల పండుగ సందర్భంగా సమత ప్రకాష్ మాట్లాడుతూ... మహేశ్వరం నియోజకవర్గంలో ఉన్న ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ యొక్క అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరి పైన ఎల్లవేళలా ఉండాలని ఆ తల్లి చూపు అందరిపై ఉండాలని సమత ప్రకాష్ తెలియజేశారు .ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, టీపీసీసీ సభ్యుడు దేప భాస్కర్ రెడ్డి,డివిజన్ అధ్యక్షులు,మండల అధ్యక్షులు,యువజన కాంగ్రెస్ నాయకులు,ఎన్ఎస్‌యూఐ,మహిళా కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో జరిగింది.



## నూతన రేషన్ కార్డుల పంపిణీ



ముస్తాబాద్ మన సాక్షి గొంతుక ప్రతినిధి ఏర్పుల రాజు ప ది సంవత్సరాల కల నెరవేరిన సమయం లో పండగ వాతావరణంలో ఆనందోత్సవాల మధ్య జరిగిన నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంముస్తాబాద్ పట్టణ కేంద్రంలో ఏ ఎం ఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్లో నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగింది.బిఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి మరియు అధికారులు మాట్లాడుతూగత పది సంవత్సరాల కాలంలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వని అసమర్థ ప్రభుత్వం వాళ్ళది , వచ్చిన రెండు సంత్సరాల కాలంలోనే నిరంతర ప్రక్రియగా రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్న ఘనత మన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ%శీ%ది అన్నారు రేషన్ కార్డు అనేది కేవలం పేద మధ్యతరగతి పేద బిడ్డల భావోద్వేగం అన్నారు. లబ్ధిదారుల కళ్ళల్లో ఆనందం చూస్తూ ఉంటే ఇన్నేళ్ల ఈ రాజకీయ జీవితంలో ఈరోజు చాలా ఆనందంగా ఉంది అన్నారుబిఈ ప్రజా ప్రభుత్వం కోటి మంది మహిళామూర్తులను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ముందుకు వెళ్తుంది , అందులో భాగంగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రతి ఇంటికి ఉచిత విద్యుత్ వడ్డీ లేని రుణాలు అందిస్తున్నాము అన్నారుబిమహిళలకు వడ్ల కొనుగోలు కేంద్రాలు ఇస్తే కొందరు బీఆర్ఎస్ నాయకులు అవహేళన చేశారు అయినా మన కలెక్టర్ మరియు ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి గారు అన్ని వడ్ల కొనుగోలు కేంద్రాలను మహిళ మణులకు ఇచ్చి ఏ ఒక్క ఆటంకం లేకుండా ఆఖరి గింజ వరకు కొన్నారు చరిత్ర సృష్టించారు అన్నారుబికాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ప్రజల మన్ననలను పొందుతుంటే కొందరికి కడుపు రగులుతుంది అన్నారు. అయినా కూడా ప్రజా ప్రభుత్వం ప్రజల సంక్షేమం గురించి రాష్ట్ర అభివృద్ధి గురించి నిరంతరం శ్రమిస్తూనే ఉంటుంది అన్నారుబిఈ కార్యక్రమంలో ఆర్డీవో డిసిఎస్ఓ ఏసిఎస్ఓ స్థానిక ఎమ్మార్వో మార్కెట్ కమిటీ చైర్మన్ సెస్ డైరెక్టర్ మాజీ ఎంపీటీసీలు వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మండల నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు ఎన్ ఎస్ యు ఐ నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారుబి



## ఘనంగా శ్రీ కనకదుర్గా మాత దేవాలయ శిఖర ధ్వజస్తంబ పునః ప్రతిష్ట కార్యక్రమంలి

మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు:

గుర్రంపోడు మండలంలోని తేనెపల్లి గ్రామంలో ఆదివారం తేనెపల్లి గ్రామ వాస్తవ్యులు తడకమళ్ళ నరసమ్మ- వీరయ్య గుప్తా ల జ్ఞాపకార్థంగా వారి కుమారులు తడకమళ్ళ మదనేశ్వర్ గుప్తా, మహేందర్ గుప్తా వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో శ్రీ శ్రీ కనకదుర్గా మాత దేవాలయ శిఖర ధ్వజ ధ్వజస్తంభ పునః ప్రతిష్ట, దుర్గామాత 41 రోజుల మండల దీక్ష విరమణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ధ్వజస్తంభ పునః ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా వేద పండితుల ఆధ్వర్యంలో దుర్గామాతకు విశేష పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా తేనెపల్లి గ్రామ భక్తులు పూనకాలతో,డప్పు చప్పుళ్లతో గాన సంకీర్తనలతో కనకదుర్గా మాతకు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణ దాతలు తడకమళ్ళ మదనేశ్వర్ గుప్తా, మహేందర్ గుప్తా సోదరులు మాట్లాడుతూ.. తమ స్వగ్రామమైన తేనెపల్లి గ్రామంలో దుర్గామాత ఆలయాన్ని నిర్మించాలనీ దృడ సంకల్పంతో గ్రామంలో ఆలయాన్ని నిర్మించామని కనకదుర్గా మాత కృపాకటాక్షాల వల్ల తేనేపల్లి గ్రామం పాడిపంటలతో, అష్టైశ్వర్యాలతో తులతూగాలని కోరుకుంటున్నామని దుర్గామాత కృపాకటాక్షాలతో గ్రామంలో ఆలయం నిర్మించడం తమకు ఎంతో ఆనందదాయకంగా ఉందని వారు అన్నారు. తేనెపల్లి గ్రామంలో కనకదుర్గ దేవాలయ ప్రాంగణం కీర్తనలతో భజనలతో డప్పు చప్పుళ్ళతో మార్మోగింది.ఈ సందర్భంగా కనకదుర్గా మాత ఆలయ నిర్మాణానికి విరాళాలు అందజేసిన దాతలకు ఆలయ చైర్మన్ కుక్కడపు రాములు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా జడ్పీ సీఈవో చనమల్ల కృష్ణారెడ్డి, దేవాలయ చైర్మన్ కుక్కడపు రాములు,మాజీ ఎంపీపీ చనమల్ల మాధవి జగదీశ్వర్ రెడ్డి,పీఏసీఎస్ చైర్మన్ యాదవ రెడ్డి,మాజీ సర్పంచ్ చనమల్ల రజిత ప్రతాపరెడ్డి,గోపిడి లక్ష్మీనరసింహారెడ్డి,వెంకట్రాంరెడ్డి, గట్టుపల్లి రవీందర్ రెడ్డి,నీలా ఆంజనేయులు,యాదవా చారి, తూటిపల్లి బిక్షం,బొమ్మ శంకర్ గ్రామ భక్తజన బృందం, మహిళలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.



## కందుకూరి బాలరాజ్ కుటుంబ సభ్యులకు అండగా

మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:యాచారం మండల పరిధిలోని నందివనపర్తి గ్రామానికి చెందిన కందుకూరి బాలరాజ్ అనారోగ్యం కారణంగా మరణించారు. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కొండాపురం శ్రీశైలం కుటుంబ సభ్యులను పరామర్శించి, ధైర్యంగా ఉండాలని చెప్పి, 6వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.అనంతరం శ్రీశైలం మాట్లాడుతూ.. బాలరాజ్ కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శి యంజాల చంద్రకాంత్,సీనియర్ నాయకులు గోపాల్ నాయక్, యంజాల యాదయ్య,ముచర్ల సతీష్, బి ఆర్ ఎస్ వి నాయకులు పంది వంశీ,నారోజు శ్రీను చారి,రాజు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.





## నీ భక్తులను ఆశీర్వదించు తల్లి

మన సాక్షి గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం పెద్దపులి నాగారం ఏనుగు చెరువు తండా లో.. గ్రామదేవతలకు బోనాలు సమర్పించడం జరిగింది అమ్మవార్లకు పూజల అనంతరం గ్రామ పెద్దలు మాట్లాడుతూ... ఈ సంవత్సరం వర్షాలు బాగా పడి రైతులు మంచిగా ఉండాలని ఆశీర్వదించాలని తల్లి అలాగే నిన్ను నమ్ముకుని వచ్చిన భక్తులను ఎల్లవేళలా నీ యొక్క ఆశీర్వాదం ఉండాలని ఏనుగు చెరువు తండా ప్రజలు గ్రామదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి బోనాలు సమర్పించడం జరిగింది . ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు చిన్నల్లు పెద్దలు ప్రతి ఒక్కరూ పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది




## మహేశ్వరం మండల మున్నూరు కాపుల సమావేశం

మన సాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల మున్నూరు కాపుల సమావేశం అమీర్‌పేట్ మున్నూరు కాపు సంఘంలో నిర్వహించబడింది.ఈ నెల 25న రాష్ట్ర మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు పుట్టం పురుషోత్తం తలపెట్టిన చలో వేములవాడ కార్ల ర్యాలీకి సంబంధించిన సన్నాహక సమావేశంగా జరిగింది.ఈ సమావేశంలో మహేశ్వరం మండలంలోని మున్నూరు కాపులు పెద్ద సంఖ్యలో పాల్గొని ర్యాలీని విజయవంతం చేయాలని సంకల్పించారు.కార్యక్రమంలో అమీర్‌పేట్ కాపు సంఘం అధ్యక్షులు వాడికల పాండయ్య,ప్రధాన కార్యదర్శి ఆవుల కృష్ణ,ఉపాధ్యక్షులు వాడికల సిద్ధులు పాల్గొన్నారు.మహేశ్వరం మండలానికి చెందిన గాజుల శ్రీశైలం,వనంపల్లి శ్రావణ్,నాగుల సత్యం (కోళ్లపడకల గ్రామం), ఆవుల కుమార్, ఆవుల యాదయ్య,మద్దూరి చంద్రయ్య,ఇమ్మడి ప్రవీణ్ పటేల్,కంది శ్రీనివాస్,ఆవుల రమేష్,ఇలిటం బిక్షపతి,ఆకుల వీరి బాబు,గాజుల నరసింహ,వాడికల నరసింహ,రాఘవేందర్ తదితర మున్నూరు కాపు నాయకులు పాల్గొన్నారు.



## ఆపద సమయంలో పేదలకు అండగా నిలుస్తా

మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:యాచారం మండల పరిధిలోని నందివనపర్తి గ్రామానికి చెందిన కందుకూరి బాల్ రాజ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న బిఎన్ఆర్ ట్రస్ట్ చైర్మన్ బిలకంటి శేఖర్ రెడ్డి అక్కడికి చేరుకొని, వారి కుటుంబాన్ని పరామర్శించి, ఓదార్చి, అధైర్య పడొద్దని, ఖర్చుల నిమిత్తం కోసం 10వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం బిఎన్ఆర్ ట్రస్ట్ చైర్మన్ బిలకంటి శేఖర్ రెడ్డి మాట్లాడుతూ.బాలరాజు కుటుంబానికి బిఎన్ఆర్ ట్రస్ట్ అండగా ఉంటుందని, మృతుని కుటుంబానికి,పిల్లల చదువుల కోసం పూర్తి స్థాయిలో సహాయం అందజేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కొంగళ్ళ జోగిరెడ్డి, కంబాలపల్లి మల్ రెడ్డి, కరోబార్ నూకం మహేందర్, ఓరుగంటి శేఖర్ , పంది సుధాకర్, కొంగరి బిక్షపతి, పంది విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నాగిళ్ల వెంకట్ జన్మదిన వేడుకలు



షాద్ నగర్, జూన్ 19 (ప్రజా గొంతుక ప్రతినిధి):తెలంగాణ విద్యారంగంలో ఓ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న కేశంపేట మండలం లింగం ధన గ్రామానికి చెందిన ప్రవేట్ లెక్చరర్ నాగిళ్ల వెంకట్ పుట్టినరోజు వేడుకలు ఆదివారం షాద్ నగర్‌లోని ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి కార్యాలయంలో అంగరంగ వైభవంగా నిర్వహించబడ్డాయి.విద్యార్థుల్లో విశ్వాసం కలిగించేలా పాఠాలు చెప్పే వెంకట్‌కు పుట్టినరోజు వేడుక ఓ కుటుంబ వేడుకలా మారింది. ఆయన సేవలను గౌరవిస్తూ ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి స్వయంగా పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో సత్కరించి, కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ:“విద్యారంగంలో దశాబ్ద కాలంగా నిలకడగా పనిచేస్తున్న నాగిళ్ల వెంకట్ సేవలు నిజంగా ప్రేరణ కలిగించేలా ఉన్నాయి. యువతకు మార్గనిర్దేశం చేస్తున్న వెంకట్ లాంటి గురువులు సమాజానికి అవసరం. ఆయురారోగ్యాలతో దీర్ఘకాలం పాటు విద్యా వెలుగు పంచాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా,” అన్నారు.నాగిళ్ల వెంకట్ హర్షం వ్యక్తం చేస్తూ..ఎమ్మెల్సీ గారి నుంచి ఈ స్థాయి గౌరవం అందుకోవడం ఎంతో గర్వంగా ఉంది. నా బాధ్యతలు ఇంకా పెరిగాయి. విద్యార్థుల కోసం మరింత కృషి చేస్తాను. వారికి పాఠశాల గడిపిన విద్యకంటే జీవితాన్ని నడిపించే విలువల్ని నేర్పేందుకు కృషిచేస్తాను,” అని తెలిపారు.ఈ వేడుకల్లో బీజేపీ నేత మురళీధర్ రెడ్డి, వివిధ రాజకీయ, సామాజిక ప్రముఖులు, గ్రామ పెద్దలు, విద్యార్థులు, స్నేహితులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం స్నేహపూర్వక వాతావరణంలో, ఉత్సాహంగా, జనసాంద్రత నడుమ సాగింది.

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
సోమవారం 21 జులై 2025



# ఇందిరమ్మ ఇల్లు మొదటి బిల్లు మంజూరు

మన సాక్షి గొంతుక ప్రతినిధి మంచాల:మంచాల మండల పరిధిలోని జాపాల గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో నిరుపేదలకు ఇల్లు నిర్మించే కార్యక్రమంలో భాగంగా ఆదివారం జాపాల గ్రామానికి చెందిన కొమ్ము అమృతమ్మ కి మొదటి బిల్లు ఒక లక్ష రూపాయలు మంజూరు అయిన సందర్భంగా లబ్ధిదారు రాలితో కలిసి మిగతా పనులను త్వరగా పూర్తి చేయాలని, దసరా లోపు గృహప్రవేశం చేయాలని ఇందిరమ్మ కమిటీ సభ్యులు కోరారు.అనంతరం జాపాల గ్రామంలో నిర్మాణం జరుగుతున్నటువంటి ఇందిరమ్మ ఇళ్ళను పరిశీలించి పనులను త్వరగా పూర్తిచేసి బిల్లులను పొందాలని, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఓరుగంటి మహేష్ గౌడ్, ఓరుగంటి లింగం గౌడ్, ఆవుల మల్లేష్, నోముల కుమార్, చేతాల సంజీవ కాంగ్రెస్ పార్టీ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



## ఆషాడ మాసం బోనాల ఉత్సవాల్లో ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

మన సాక్షి గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని లెనిన్ నగర్ కట్ట మైసమ్మ అమ్మవారి ఆలయంలో ఆషాడ మాసం బోనాల సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో భాగంగా మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అమ్మవారినిదర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ దిండు భూపేష్ గౌడ్, అధ్యక్షులు శీను నాయక్, అర్కల కామేష్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు సునీత బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# నాగిల్ల వెంకట్‌కు జన్మదిన శుభాకాంక్షలు

యువతకు మార్గదర్శి విద్యారంగంలో

## ఆదర్శంగా నిలిచిన వ్యక్తి



కేశంపేట, జూన్ 20(మన సాక్షి గొంతుక )కేశంపేట మండలం లింగం ధన గ్రామానికి చెందిన విద్యావంతుడు, ప్రైవేట్ లెక్చరర్, జిల్లా స్థాయి క్రీడాకారుడు, యువతకు స్ఫూర్తిగా నిలిచిన నాగిల్ల వెంకట్ జన్మదినాన్ని పురస్కరించుకొని బావ రాజమోని రవీందర్ గౌడ్ హృదయపూర్వక శు భాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా రాజమోని రవీందర్ గౌడ్



మాట్లాడుతూ:"నాగిల్ల వెంకట్ ఒక మాట అన్నాడంటే నిలబెట్టుకునే మనిషి. రాజకీయాల్లో స్పష్టత ఉన్న నాయకుడు. విద్యార్థులకు మార్గదర్శకుడు. యువతకు ప్రేరణ కలిగించే వ్యక్తిత్వం ఆయనది. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి.విద్యా, క్రీడా రంగాల్లో తనదైన ముద్ర వేసిన వెంకట్‌కి ఈ జన్మదినం ప్రత్యేకం. నిండు నూరేళ్ల పాటు ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని శ్రీ హరిహర అయ్యప్ప స్వామిని ప్రార్థిస్తున్నాను," అని చెప్పారు.

తన బావగా మాత్రమే కాక, ఒక మంచి వ్యక్తిగా, ప్రజల గుండెల్లో స్థానం సంపాదించిన వెంకట్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని పేర్కొన్నారు.

# ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో పాల్గొన్న కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి



మన సాక్షి గొంతుక ప్రతినిధి:రామకృష్ణాపూర్, జూలై 20.సుమారు 246 స్వయం మహిళా సంఘాలకు 25కోట్ల వడ్డీ లేని రుణాల చెక్కులను జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి సంఘాల సభ్యులకు పంపిణీ చేసిన మంత్రి వివేక్ వెంకటస్వామి.చెన్నూరు, కోటపల్లి, భీమారం మండలంలో కొత్తగా మంజూరు అయిన రేషన్ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన మంత్రి.కార్యక్రమంలో భారీ సంఖ్యలో తరలివచ్చిన మహిళలు.కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ...గత ప్రభుత్వం మహిళలను ఆర్థికంగా బలపరుస్తామని అన్ని రంగాల్లో ముందు ఉంచుతామని విస్మరించిందన్నారు.మహిళలను కోటీశ్వరులను చేస్తానని కేసీఆర్ కోటీశ్వరుడు అయ్యాడన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి లక్ష కోట్ల నిధులు వృథా చేశాడని,కాళేశ్వరం ప్రాజెక్ట తో కాంట్రాక్టర్లు ధనవంతులు అయ్యారన్నారు.కాళేశ్వరం ప్రాజెక్ట తో ఇక్కడ బ్యాక్ వాటర్ తో పంట నష్టం జరిగిందని,పంట నష్ట పరిహారం కోసం అప్పుడు నేను ప్రభుత్వం తో కోట్లాడన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు అన్ని హామీలు అమలు చేస్తున్నామని,మహిళలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.వడ్డీ లేని రుణాల ద్వారా మహిళలు ఆర్థికంగా ఎదిగేలా కృషి చేస్తుందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వడం జరుగుతుందని, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ప్రభుత్వం ఇస్తుందన్నారు.నేను గ్రామాల్లో మెరుగైన రవాణా వ్యవస్థ కోసం రోడ్లు వేయించడం జరిగిందని,చెన్నూరు నుండి కొత్తగా 5 కొత్త బస్ సర్వీసులు ప్రారంభించడం జరిగిందన్నారు. బస్ డిపో కోసం ఇప్పటికే రవాణా శాఖ మంత్రి కి చెప్పడం జరిగిందన్నారు.సోమనపల్లి గ్రామంలో నూతనంగా 200 కోట్ల రూపాయల నిధులతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ కట్టిస్తున్నామని,విద్యా, వైద్యం కోసం ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందన్నారు.18 నెలల్లో సుమారు 500 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. రేషన్ కార్డు ఉన్న వారికి అందరికీ సన్న బియ్యం ఇవ్వడం జరిగిందని, సన్న రకం వడ్లకు 500 రూపాయల బోనస్ ఇవ్వడం జరిగిందన్నారు.చెన్నూరు నియోజకవర్గంలో సుమారు 8,000 కొత్త రేషన్ కార్డులు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఎండకాలంలో 200 బోర్లు వేసినీటి ఎద్దడి లేకుండా చేశానన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల సమయంలో కాంగ్రెస్ కి షాక్



తిరుమలాయపాలెం జూలై 20.స్థానిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. ఇలకాలో. కాంగ్రెస్ పార్టీకి షాక్ తగిలింది. ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం పరిధిలోని రాజారం గ్రామంలో కాంగ్రెస్ విడి. మాజీ ఎమ్మెల్యే. కందళ.ఉపేందర్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పుకునారు,తిరుమలాయపాలెం మండలం పరిధిలో.పలు గ్రామాలలో. కందాల ఉపేందర్ రెడ్డి. ఆదివారం పర్యటించారు. అనారోగ్యం.బాధపడుతున్న వారినీ పరామర్శించారు, అనంతరం రాజారాం గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో బాణాల వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నుండి 40 మంది కుటుంబ సభ్యులకు బీఆర్ఎస్ కండువాలు కప్పి కంధాళ సాధారంగా పార్టీలోకి ఆహ్వానించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.చివరి శ్వాస వరకు.పాలేరు ప్రజల కోసం పనిచేస్తానని. ప్రతి ఒక్క పేద ప్రజలకు అండగా నేను ఉంటానని భరోసా కల్పించారు.గత ఎన్నికల్లో పాలేరు ప్రజలు మోసపోయారు.అని అన్నారు.మట్టికి పోయిన్న ఇంటి మనిషి పోవాలి అంటారు. పాలేరు నియోజకవర్గం లో .పేదవారికి చిన్న సమస్యా కూడా తీరడం లేదు..అని. విమర్శించారు. బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం లో.పార్టీలకి అథితం గా కూల మాత.బేధం లేకుండా . సంక్షేమ పథకాలు అందించాం.అని తెలిపారు... బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను ఎవరైనా బెదిరిస్తే తగిన మూల్యం. చెల్లించాల్సి వస్తుంది. హెచ్చరించారు. రాజారం గ్రామం నా అమ్మమ్మ ఊరు. ఇక్కడి ప్రజలు నా సొంత మనుషులు అని తెలిపారు.రానున్న స్థానిక ఎన్నికలో బిఆర్ఎస్ పార్టీ నీ గెలిపించాలి.అని కోరారు..ఎవరికి భయపడాల్సిన అవసరం లేదు.అని.మీకు తోడుగా నేను ఉన్ననీ నా జీవితం పాలేరు ప్రజలకు అంకితం.అని తెలిపారు..పాలేరు ప్రజలు నాతోనే ఉన్నారు..వారికి తోడుగా నేను ఉంటా.అని భరోసా ఇచ్చారు,అనంతరం గ్రామాల్లో పలువురిని పలకరిస్తూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు భాష బోయిన వీరన్న బోడ మంచ నాయక్ దేవరం దేవేందర్ రెడ్డి సొసైటీ వైస్ చైర్మన్ చామకూరి రాజు కొప్పుల ఉపేందర్ రెడ్డి, కంధాళ క్రాంతి కుమార్,కోప్పుల మధుసూదన్ రెడ్డి పరికపల్లి చంద్రశేఖర్ రంగాపురం బాలకృష్ణ గౌడ్ ఆర్మీ రవి ఆలు దాసు ఆంజనేయులు బోడ బుజ్జి ఆలస్యం నాగేశ్వరరావు వంచర్ల సత్యనారాయణ రెడ్డి పుల్లూరు ప్రశాంత్ బానోత్ మల్లికార్జున్ బానోత్ మల్సూర్, మాజీ సర్పంచ్ నిమ్మల వెంకటరెడ్డి, నిమ్మల నర్సిరెడ్డి, తిప్పారెడ్డి లక్ష్మారెడ్డి, ఇందుర్తి శ్రీనివాసరెడ్డి, ఇందుర్తి రామ్ రెడ్డి, దొడ్డ స్టాలిన్ రెడ్డి,మట్టే సందీప్, మట్టే నాగరాజు, మట్టే మహేష్, మట్టే ఉపేందర్, కనకం గురుమూర్తి, మట్టే వీరస్వామి, మట్టే సత్యం,సంపంగి గణేష్, సంపంగి శ్రీనివాస్, మట్టే రాంబాబు, బొల్లికొండ శేఖర్, బొల్లికొండ రమేష్,మట్టే సుదర్శన్,బానోత్ శ్రీనివాస్,వీరబోయిన మౌనిక శ్రీనివాస్,అన్నం లింగారెడ్డి, గుండెబోయిన గంగయ్య, బాణాల మధుసూదన్ రెడ్డి వరిగడ్డి వీరన్న నిమ్మల హరీష్ పెద్ద గొల్ల లింగన్న తదితరులు పాల్గొన్నారు.

## బోనమెత్తిన శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క



మన సాక్షి గొంతుక ప్రతినిధి అబ్దుల్లాపూర్మెట్: వనస్థలిపురం ప్రశాంత్ నగర్ కాలనీ నందు గల శ్రీశ్రీశ్రీ కనకదుర్గ దేవాలయంలో అదివారం నిర్వహించిన ఆషాఢమాసం శ్రీ కొండ పోచమ్మ తల్లి బోనాల ఉత్సవాలలో పాల్గొని బోనం ఎత్తిన తెలంగాణ ఆడపడుచు,రాష్ట్ర పంచాయితీరాజ్ గ్రామీణ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క.గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి ఆహ్వానం మేరకు ధనసరి అనసూయ(సీతక్క) అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం శ్రీ కొండ పోచమ్మ అమ్మవారికి బోనం సమర్పించారు.అనంతరం చిలుక మధుసూదన్ రెడ్డి స్వగృహంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక విందుకు హాజరై వారి కుటుంబసభ్యులతో భోజనం చేశారు. చిలుక మధుసూదన్ రెడ్డి కుటుంబసభ్యులు రాష్ట్ర మంత్రి సీతక్కని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్సీ ఏవిఎన్ రెడ్డి,స్థానిక కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర రెడ్డి,దేవాలయ చైర్మన్ సంరెడ్డిభుజంగరెడ్డి,పద్మారెడ్డి,వీరేశం,కృష్ణ రెడ్డి,యుగంధర్ రెడ్డి,బాలాజీనాథ్, కరుణాకర్ రెడ్డి,ప్రశాంత్ కుమార్ తో పలువురు పాల్గొన్నారు.



## పోచమ్మ బోనాల జాతరలో మొక్కులు చెల్లించిన మంత్రి వివేక్ వెంకటస్వామి

మన సాక్షి గొంతుక ప్రతినిధి: రామకృష్ణాపూర్, జూలై 20. మందమర్రి మండలం వెంకటాపూర్ గ్రామంలో ఆషాడ మాసం సందర్భంగా ఘనంగా నిర్వహించిన పోచమ్మ బోనాల కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి ఆలయ పూజల్లో భాగంగా పోచమ్మ అమ్మవారికి మొక్కులు చెల్లించుకుని బోనం సమర్పించారు. గ్రామస్తులతో కలిసి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయన, రాష్ట్ర ప్రజల శ్రేయస్సు, ఆరోగ్యం, శాంతి, ఐక్యత కోసం ప్రత్యేక పూజలు చేశారు.వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ....ఇలాంటి జాతరలు మన ప్రజల ఆత్మబలాన్ని, సంప్రదాయాలపై నమ్మకాన్ని చాటుతున్న పండుగలన్నారు. దేవత ఆశీస్సులతో రాష్ట్ర అభివృద్ధి నిరంతరంగా సాగాలని ఆకాంక్షిస్తున్నాం అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





# మాల్యాలలో పోచమ్మ, పెద్దమ్మ తల్లి కి బోనాల పండగ

మన సాక్షి గొంతుక/మల్యాల (నేరెళ్ళ శ్రీనివాస్ )జగిత్యాల జిల్లా మల్యాల మండల కేంద్రంలో పోచమ్మ, పెద్దమ్మ తల్లికి ఆది వారం రోజు మండల కేంద్రానికి చెందిన భక్తులు అంగరంగ వైభవంగా డప్పు చప్పుళ్ళు, డీజే సౌండ్లతో నృత్యాలు చేస్తూ ఊరేగింపుగా ఆలయానికి చేరుకొని ఘనంగా బోనాలు సమర్పించారు.ఆషాడ మాసం చివరి ఆదివారం కావడం తో అమ్మవార్లకు భారీగా బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకుంటున్నారు.




# ప్రపంచ క్రమంపై వ్యూహాత్మక ఆలోచనలకు 'కొత్త దిశ'

హైదరాబాద్, జూలై 20 (మన సాక్షి గొంతుక ప్రతినిధి):రాజకీయ దృష్టికోణం, వ్యూహాత్మక ఆలోచనలకు మెరుగైన దిశగా సేవలందించే ఉద్దేశంతో రచయిత రాం మాధవ్ రూపొందించిన 'కొత్త ప్రపంచం: ఇరవై ఒకవ శతాబ్దపు గ్లోబల్ క్రమం మరియు భారతదేశం' పుస్తకావిష్కరణ శనివారం హైదరాబాద్‌లోని తాజ్ కృష్ణ హోటల్‌లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి పార్టీ నేత నాగు రావుతో కలిసి పాల్గొన్నాడు. పుస్తకం ఆవిష్కరణ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు రామ్‌చందర్ రావును, మాజీ కేంద్ర అన్వేషణాధికారి లక్ష్మీనారాయణను మర్యాదపూర్వకంగా కలిశాడు. ఈ సందర్భంలో దేశ రాజకీయ పరిస్థితులు, ప్రపంచ వ్యవస్థలో భారత్ యొక్క స్థానం, భవిష్యత్ దౌత్య విధానాలపై నేతల మధ్య చర్చ జరిగింది. రచయిత రాం మాధవ్ రచించిన ఈ పుస్తకం భిన్న దృష్టికోణాలను పరిచయం చేస్తుందని విశ్లేషకులు పేర్కొన్నారు.

# ఎమ్మెల్యేను ఆత్మకూర్ పర్యటనలో అడ్డుకున్న బీజేపీ నాయకులు



జులై 20 మన సాక్షి గొంతుకఆత్మకూరు(ఎం)గ్రామంలో అక్రమంగా హిందూ దేవాలయాల ముందు ప్రభుత్వ భూమిలో చెరువు శిఖంలో ఇందిరమ్మ ఇల్లుకు ఎలా అనుమతి ఇస్తారని నిలదీసిన బీజేపీ నాయకులు, చెరువులలో కూడా ఇందిరమ్మ ఇల్లు కట్టుకోవచ్చని సమాధానం చెప్పిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య,బిజెపి మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్ వారి బృందంతో ఎమ్మెల్యే నీ అడ్డుకొని ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ కూడా నెరవేర్చకుండా మీరు ఎలా పర్యటన చేస్తారని ఎమ్మెల్యేతో మాట్లాడడం జరిగింది, నిజమైన పేదలకు ఇల్లు మంజూరు చేయకుండా కాంగ్రెస్ కార్యకర్తలకు వేరే నియోజకవర్గ వాళ్లకు ఆత్మకూరులో ఇల్లు ఎలా ఇస్తారని ప్రశ్నించడం జరిగింది, పునాది గాని కాలువ ఎందుకు పూర్తి చేయలేదు రైతులకు సాగునీరు ఎందుకు ఇస్తలేరు,విద్యార్థులకు సమయపాలనకు అనుకూలంగా గ్రామాలకు ఆర్టీసీ బస్సులు ఎందుకు నడిపిస్తలేరు, మహిళలకు 2500 ఎందుకు ఇస్తలేరు, నిరుద్యోగ భృతి ఎందుకు ఇస్తలేరు అని నిలదీశారు, కేంద్ర ప్రభుత్వం ఆవాస్ యోజన కింద ఇల్లు నిర్మించుకోవడానికి మూడు లక్షల రూపాయలు ఇస్తున్నప్పటికీ ఇందిరమ్మ ఇల్లు అని ఎలా చెప్పుకుంటారని నిలదీశాడం జరిగింది,ఈ కార్యక్రమంలో మజ్జిగ నరేష్,వివిధ గ్రామాల బిజెపి బూత్ స్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు,

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం




జులై 20 మన సాక్షి గొంతుకఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో పద్మశాలి కుటుంబానికి చెందిన కొండా ఆనంద్ మృతి చెందారు ,మరణ వార్తను తెలుసుకున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో మృతుని కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేశారు,మృతుని కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని అన్నారు,మృతుడు కొండా ఆనంద్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసి అండగా ఉంటానని మాట ఇచ్చిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు పద్మశాలి సంఘం అధ్యక్షులు తౌర్ర విష్ణు ధన్యవాదాలు తెలిపారు



# గాంధారి మైసమ్మను దర్శించుకున్న మంచిర్యాల బిజెపి జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేష్ గౌడ్

మన సాక్షి గొంతుక ప్రతినిధి: రామకృష్ణాపూర్ జులై 20. మందమర్రి మండలం బొక్కల గుట్ట గాంధారి మైసమ్మ ను బిజెపి మంచిర్యాల జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ ఆదివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మంచిర్యాల జిల్లాలోని ప్రజలు సుఖ సంతోషాలతో పాడిపంటలతో వర్షాలు బాగా వృద్ధిగా పడి పంటలు పండాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చెన్నూరు నియోజకవర్గ ఇన్చార్జి జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం అశోక్, మందమర్రి రూరల్ అధ్యక్షుడు జనార్దన్, డి. సంజీవరావు, డివి, దీక్షితులు, రామకృష్ణాపూర్ పట్టణ అధ్యక్షులు దన్ సింగ్, కోటపల్లి మాజీ మండల అధ్యక్షులు మంత్రి రామయ్య, కోటేశ్వరరావు పల్లె బూత్ అధ్యక్షుడు సాయి పాల్గొన్నారు.



# శ్రీ వశిష్ట పాఠశాలలో ఘనంగా బోనాల పండగ

మన సాక్షి గొంతుక/మల్యాల, (నేరెళ్ళ శ్రీనివాస్ )మల్యాల శ్రీ వశిష్ట కిడ్స్ ప్లే స్కూల్ లో ఆషాడ మాసం పురస్కరించుకొని విద్యార్థిని విద్యార్థులతో పోచమ్మ బోనాలు మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారి ని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. ఈ సందర్భంగా అమ్మవారికి బెల్లన్నం పరమాన్నం బెల్లం పుట్నాల తో నైవేద్యం సమర్పించారు. పిల్ల పాపలు అర్యోగం గా ఉండాలి అని వర్షాలు మరియు పాడిపంటలు బాగా పండాలని పోచమ్మ తల్లి కి మ్రొక్కులు చెల్లిచుకున్నారు.ఈ కార్యక్రమం లో పాఠశాల కరెస్పాండంట్ ముదాం తిరుపతి ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# జూనియర్ కాలేజీ కోసం ఎమ్మెల్యేకు వినతి పత్రం



జులై 20 మన సాక్షి గొంతుక ఆత్మకుర్(ఎం)మండల కేంద్రంలో జూనియర్ కాలేజీ కావాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య కు ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో ఆత్మకూర్ మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు, అనంతరం సానుకూలంగా స్పందించారు,ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షుడు యాస సుభాష్,పట్టణ అధ్యక్షుడు లోడి మహేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి తొండల అనిల్ కుమార్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిత్తర్ల అనిల్, జిల్లా ప్రధాన కార్యదర్శి మోలుగూరీ రాజు, రాచమల్ల ప్రసాద్, చేపూరి సోమేశ్వర్ సాయి,బీసు భాస్కర్, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు,

# వికలాంగుల వితంతువుల ఆసరా పెన్షన్ దారుల సభను విజయవంతం చేయండి



మన సాక్షి గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి మంద అశోక్ఈ నెల 24న పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగ వికలాంగులు ఆసరా పెన్షన్లు పెంచాలి అని జిల్లా సభకు విచ్చేయుచున్నారు. ఈ సందర్భంగా బోనకల్ మండల కేంద్రంలో గల ఎస్సీ కాలనీ నందు వికలాంగుల ఆసరా పెన్షన్ దారుల సమావేశం నిర్వహించి వికలాంగులు మరియు ఆసరా పెన్షన్ దారుల కమిటీ వేయడం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి చిలక నాగరాజు మాదిగ మాట్లాడుతూ వికలాంగుల మరియు ఆసరా పెన్షన్ దారుల జిల్లా మహాగర్జనకు ఈ గ్రామం నుండి అందరూ తరలి వచ్చి సభను విజయవంతం చేయాలి అని కోరారు. అదేవిధంగా పెన్షన్ దారుల సభను విజయవంతం చేయడానికి బోనకల్ మండల ఎంఆర్పిఎస్,ఎం ఎస్ పి, వి హెచ్ పి ఎస్,ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించి సభ విజయవంతానికి ప్రతి గ్రామంలో గ్రామ కమిటీలు వేయాలని కార్యచరణ అమలు చేసుకొనుటకు పని విభజన చేయడం జరిగింది.



# తొండుపల్లి కిషన్ గూడ బోనాలలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్,

## కాంగ్రెస్ రాష్ట్ర నేత గణేష్ గుప్తా పాల్గొన్న నాయకులు



తొండుపల్లి, జూలై 20 మన సాక్షి గొంతుక ప్రతినిధి):శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని తొండుపల్లి కిషనగూడలో బోనాల సందర్భంగా ఏర్పాటు చేసిన ఉత్సవాల్లో రాజేంద్రనగర్ శాసనసభ్యుడు ప్రకాష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు గణేష్ పాల్గొన్నారు. గ్రామ దేవతకు భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించడమే లక్ష్యంగా స్థానిక ప్రజలు, నాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో నార్సింగ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చెర్మన్ దూడల వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ స్థానిక నాయకులు, కౌన్సిలర్లు, మాజీ చైర్మన్లు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచ్లు, వార్డు సభ్యులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. బోనాల ఉత్సవం సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, రాష్ట్ర నాయకుడు గణేష్ గుప్తను యువ నాయకుడు సునీల్ గౌడ్ శాలువాలతో ఘనంగా సత్కరించారు. గ్రామ మహిళలు బోనాలతో ఆలయం వద్దకు చేరుకుని అమ్మవారికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ "బోనాలు మన సంస్కృతికి ప్రతీక. ప్రజల ఐక్యత, భక్తిశ్రద్ధలతో జరుపుకునే ఈ పండుగలు సామాజిక సమగ్రతకు బలం చేకూరుస్తాయి" అన్నారు. గణేష్ గుప్త మాట్లాడుతూ %"తెలంగాణ సంస్కృతి గర్వకారణం. ఇలాంటి పండుగలు మన సమాజాన్ని ఒకతాటిపైకి తీసుకురావడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి" అని పేర్కొన్నారు

# పార్థివ దేహానికి నివాళులర్పించిన శాసనసభ్యులు కుందూరు జైవిర్ రెడ్డి



మన సాక్షి గొంతుక ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జున సాగర్ నియోజకవర్గం త్రిపురారం మండలం పెద్దదేవులపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు నిడమనూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కూరపాటి సైదులు అనారోగ్య సమస్యతో స్వర్గస్తులైన విషయం తెలుసుకుని వారి నివాసానికి వెళ్లి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మీ కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇవ్వడం జరిగింది.స్థానిక శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి మాజీ ఎంపీపీ సలహాదారులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అనుముల శ్రీనివాస్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముడిమల్ల బుచ్చి రెడ్డి వారితో పాటు నిడమనూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం మార్కెట్ కమిటీ డైరెక్టర్ గంగుల గురవయ్య మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బిట్టు రవి కుమార్.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు. గుండెబోయిన నగేష్ యాదవ్ ,డిసిసి సమన్వయకర్త అల్లంపల్లి జానయ్య ,మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చిలుముల శ్రీను ,అనంత రెడ్డి ,ఐఎన్ టి యుసి జిల్లా అధ్యక్షులు సోమయ్య ,మాజీ ఎంపిటిసి రాము ,మాజీ ఉప సర్పంచ్ వెంకన్న ,గ్రామ పార్టీ అధ్యక్షులు గణేష్ ,వెంకట్ రెడ్డి (డ్రిప్) ,సలకంటి బాల కృష్ణ ,సంతోష్ ,సూరయ్య తదితరులున్నారు.



# ముదిరిన పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ రాజకీయం...

ఒక వర్గానికి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి హనుమాన్ల ఝాన్సీ రెడ్డి నాయకత్వం వహించగా....

అసమ్మతి వర్గానికి నాయకత్వం పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్ వహించారు...

మన సాక్షి గొంతుక /తొర్రూర్ జూలై 20.ఆదివారం మండలంలోని సోమారం గ్రామంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఎంపీటీసీ క్లస్టర్ సమావేశం కాంగ్రెస్ పార్టీ నిర్వహించగా, అదే సమయంలో అసమతి వర్గం ఎమ్మెల్యే యశస్వి రెడ్డి అనుచరులు తోరూర్ పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్ నాయకత్వంలో మరో సమావేశం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన సమావేశానికి ముఖ్యఅతిథిగా టిపిసిసి ఉపాధ్యక్షురాలు పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి హనుమాన్ల ఝాన్సీ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ..కూతురు వయసున్న యశస్విని రెడ్డి పై 48 వేల ఓట్ల తేడాతో ఎర్రబెల్లి చిత్తుచిత్తుగా ఓడిపోయాడని, స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ అదే ఫలితం బీఆర్ఎస్ కు పునరావృతం అవుతుందన్నారు. యశస్విని రెడ్డి, తాను అత్తా కోడలు లా కాకుండా తల్లి బిడ్డలా ఉంటున్నామని,మా మధ్య విభేదాలు సృష్టించడానికి గులాబీ చీడపురుగులు ప్రయత్నాలు చేస్తున్నాయన్నారు.తాను అమెరికాకు వెళ్తానని,ఇక్కడ అందుబాటులో ఉండనని దుష్ప్రచారం చేస్తున్నారని,ప్రచారం చేస్తున్న ఎర్రబెల్లినే అమెరికాకు పంపిస్తానే తప్ప పాలకుర్తిని వదిలి నేను ఎక్కడికి వెళ్ళబోనన్నారు